సూర్య
చిత్తూరు | తిరుపతి
శనివారం | 17 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

## గోవిందా...గోవింద నామస్మరణాలతో మారుమ్రోగిన

# ఏడుకొండలు





తిరుమలలో మరో బ్రహ్మోత్సవ వేడుకలగా పిలువబడే రథసప్తమి వేడుకలు శుక్రవారం ప్రారంభమయ్యాయి.సూర్యజయంతి వేడుకలతో తిరుమల గిరులు భక్త సందోహంతో నిండిపోయింది. ఎక్కడ చూసివా వెంకటేశ్వరుని నామస్మరాలు మారుమ్రోగాయి. ఉదయం 8 గంటలకు సూర్యవాహనంపై శ్రీ మలయప్పస్వామి తిరుమల గిరుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు చిన్నశేషవాహనంపై, 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం,మధ్యాహ్నం 1గంట నుండి 2 గంటల వరకు హనుమంత వాహనం, 2 గంటల నుండి 3 గంటల వరకు చక్రస్నానం,సాయంత్రం 4గంటల నుండి 5 గంటల వరకు కల్పవృక్షవాహనం,6గంటల నుండి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం,8గంటల నుండి 9చంద్రప్రభవాహనంపై ఊరేగుతూ భక్తులను అశీర్వదించారు. రథసప్తమి సందర్భంగా తిరుమల సుందరంగా ముస్తాబైంది. భక్తాదులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా టీటీడీ గట్టి చర్యలు చేపట్టింది.









మిగతా 5లో

తిరుమల - మేజర్‌న్యూస్



# అంగన్వాడీల అభివృద్ధికి కృషి



### ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** అంగన్వాడీల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. కార్వేటినగరం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో వాడి కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అంగన్వాడీల సమస్యలు దాదాపు పరిష్కరిం చామని, వేతనాల పెంపు ఆగస్టు నుంచి అమలు చేయడం జరుగుతుందన్నారు. 2లో..



## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎడెక్స్ కోర్సులు ప్రారంభం

వివరాలు 4 లో

### చిత్తూరు పార్లమెంటులో

# గెలుపు గుర్రాలకే సీట్లు

### గురజాలకా ??.... సి కె బాబుకా?





(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

చిత్తూరు పార్లమెంటు పరిధిలో గెలుపు గుర్రాలకు మాత్రమే ప్రాధాన్యత ఇవ్వాలని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారు. గత ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు మినహా ఆరు ఎమ్మెల్యే స్థానాలలో ఓడిపోయారు. లోక్ సభ స్థానం కూడా పోగొట్టుకున్నారు. ఒక విధంగా ఇది చంద్రబాబుకు చిన్న తనంగా చెప్పవచ్చు. దీంతో ఈ సారి సర్వేలు, కుల సమీకరణాలు అంటూ ప్రయోగాలు చేయడంమాని గెలిచే వారికే టికెట్లు ఇవ్వాలని భావిస్తున్నట్టు సమాచారం.

ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రమైన చిత్తూరు నియోజక వర్గంలో మాజీ ఎమ్మెల్యే సి కె బాబు లేదా పారిశ్రామిక వేత్త గురజాల జగన్ మోహన్ నాయుడుకు టికెట్టు ఇస్తారని ప్రచారం జరుగుతున్నది. ఇక్కడ వైసిపి అభ్యర్థి ఎం సి విజయానంద రెడ్డిని ఢీ కొట్టాలంటే సి కె బాబు ఒకరే సమర్థుడు అంటున్నారు. ఇటీవల ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి సి కె బాబును కలసి చర్చించారు

మిగతా 2లో

### చిత్తూరు ఎంపీ రేసులో

# డా. సురేంద్రబాబు

### ప్రజా సేవకు అంకితం

### ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్



(తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్)

చిత్తూరు పార్లమెంటు టిక్కెట్టు కోసం డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారు. ఆయన పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, మాజీమంత్రి డా. నారాయణను కలిసి తన బయో డేటాను అందచేశారు. చిత్తూరు ఎంపీ గా తనకు అవకాశం ఇస్తే, తప్పక గెలుస్తామని ధీమాను వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో తనకు విస్తృతంగా పరిచయాలు ఉన్నాయని, తన గెలుపు కోసం శ్రమించే బంధుమిత్రులు ఉన్నారని వివరించారు. ఒక డాక్టర్ గా, ఒక సామాజిక కార్యకర్తగా, ఒక జాతీయవాదిగా వివేకానందుడి స్ఫూర్తితో రాజకీయాలలో పని చేస్తానన్నారు. టీడీపీ అధిష్టానం కూడా సురేంద్రబాబు అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నట్లు సమాచారం.

మిగతా 2లో



## అధర్మం పై ధర్మమే గెలుస్తుంది

టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి

పులివర్తి నాని

వివరాలు 8 లో

## శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిపై ఆనకట్టకు శంకుస్థాపన



శాసనసభ్యులు

బియ్యపు మధుసూదన్ రెడ్డి

వివరాలు 8 లో



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించండి : జిల్లా కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్**

రానున్న సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ పోలీస్ అధికారులను ఆదేశించారు. 2లో..

మొదటిపేజీతరువాయి....

## చిత్తూరు పార్లమెంటులో గెలుపు గుర్రాలకే సీట్లు

. గురువారం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి సి కె దంపతులను కలసి మాట్లాడారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూడా ఆయన పేరును సిఫార్సు చేసినట్టు తెలిసింది. ఏ కారణం చేత అయినా ఆయన కాక పోతే గురజాల జగన్ మోహన్ నాయుడుకు టికెట్టు వస్తుందం టున్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఇక్కడ ఇతర సామజిక సమీకరణాలు పనిచేయవు అంటున్నారు. కాగా పలమనేరు ఇంచార్జి అమరనాద రెడ్డిని పుంగనూరు అభ్యర్థిగా పోటీ పెట్టి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని కట్టడి చేయాలని భావిస్తున్నారు. ఆయన అయితేనే పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి గట్టి పోటీ ఇస్తారని అన్ని సర్వేలలో వెల్లడి అయినట్టు తెలిసింది. పలమనేరు నియోజకవర్గంలో అమరనాద రెడ్డి తమ్ముడు శ్రీనాథ్ రెడ్డి లేదా శ్రీనాథ్ రెడ్డి భార్య అనీషా రెడ్డికి టికెట్టు ఇచ్చే అవకాశం ఉంది. నగరి, లేదా చంద్రగిరి నియోజక వర్గంలో కూడా రెడ్డి సామాజిక వర్గం వ్యక్తికి టికెట్టు ఇస్తే గెలుపు సాధ్యమని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్ నేషనల్ జాతీయ ఉపాధ్యక్షుడు ఎన్ బి హర్ష వర్ధన్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి కుమారుడు అయిన ఆయనకు సర్వే రిపోర్టులు అనుకూలంగా ఉన్నాయని తెలిసింది. సి కె బాబు, హర్ష వర్ధన్ రెడ్డి లకు టికెట్టు ఇస్తే ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వ్ అయిన జి డి నెల్లూరు, పూతలపట్టు నియోజక వర్గాలలో కూడా గెలవడానికి వీలుంటుంది అంటున్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించండి

శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం లో రెవెన్యూ, పోలీస్ అధికారులతో కమ్యూనికేషన్ ప్లాన్ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల పై ఇది వరకే రెవెన్యూ అధికారులు పరిశీలించి వసతులు లేని పక్షం లో వసతుల కల్పనకు చర్యలు చేపట్టడం జరిగిందనన్నారు. పోలింగ్ కేంద్రాలకు బస్సు సౌకర్యం, తదితర అంశాల పై కూడా పరిశీలించడం జరిగిందని, ఇందులో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై పోలీస్ అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలోని 1,762 పోలింగ్ కేంద్రాలు 1,266 లొకేషన్ లలో ఉన్నవని, దీనికి గల నెట్వర్క్ వసతుల పై పరిశీలించడం జరిగిందని, నెట్వర్క్ సమస్య ఉన్న పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ రోజున సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేసేందుకు నెట్వర్క్ సమస్య లేకుండా చర్యలు తీసుకునేందుకు రెవెన్యూ, పోలీస్ అధికారులు సమన్వయం తో పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పి ఆరీఫుల్లా,కుప్పం, పలమనేరు ఆర్డిఓ లు శ్రీనివాసులు, మనోజ్ రెడ్డి, చిత్తూరు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సుధాకర్ రెడ్డి, సంబంధిత అధికారులు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## మాతృభాషలో జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి ఎందులోనైనా రాణించగలడు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ, సెట్విన్ డి. ఎస్. ఏ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని "మాతృభాష పరిరక్షణలో యువత పాత్ర" అనే వ్యాసరచన పోటీని, "తెలుగు భాష- సంస్కృతి" అనే అంశం పైన కవిత్వ పోటీలను నిర్వహించారు. ఇన్ చార్జ్ తెలుగు శాఖాధ్యక్షులు డా.వై.సుభాషిణి మాట్లాడుతూ మాతృభాషలో జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి ఎందులోనైనా అభివృద్ధిని సాధించగలడని, యువత ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డా. యువశ్రీ, డా. మాధవి, డా. అనురాధ వ్యవహరించారు.

రాజధాని ఫైల్స్ సినిమాను అడ్డుకోవడం

# ముఖ్యమంత్రి పిచ్చికి పరాకాష్ట



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజధాని అమరావతిని ఆధారంగా చేసుకుని నిర్మించిన రాజధాని ఫైల్స్ సినిమాను ఆడనీయకుండా అడ్డుకోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిచ్చికి పరాకాష్టగా చెప్పుకోవచ్చని జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఆరోపించారు ఈ మేరకు ఆయన శుక్రవారం స్థానిక జిల్లా టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు అమరావతి రాజధానికి 33 వేల ఎకరాల వ్యవసాయ భూములను ఇచ్చిన సన్న, చిన్న కారు రైతులు, బడుగు బలహీన వర్గాల రైతుల త్యాగాలను, అమరావతి రాజధానిని మూడు ముక్కలు చేసి ఐదు కోట్ల ఆంధ్ర ప్రజలకు లక్ష కోట్ల ఆదాయాన్ని సమకూరే అమరావతి రాజధాని నాశనం చేసిన విధానాన్ని, అమరావతి రైతులను పెట్టిన హింసలను, అమరావతి రాజధానికి భూములు ఇచ్చి ఐదు సంవత్సరాలుగా వారు పడిన కష్టాలను, నిజాలను యదార్ధ గాథలను, రాజధాని ఫైల్స్ రూపంలో సినిమా నిర్మిస్తే ఆ సినిమా ఆడకూడదని ముఖ్యమంత్రి కోర్టు కళ్లడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. జిల్లా తెలుగుదేశం యాత్ర - 2 సినిమాకు ప్రభుత్వమే జీవో జారీ చేసి కలెక్టర్ల ద్వారా సర్కులర్ ను జారీ చేసి వాలంటీర్లను పురమాయించి, ద్వాక్రా సంఘాలు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, ఈ సినిమా చూడాలని బలవంతం పెట్టడం జగన్మోహన్ రెడ్డి పిచ్చికి, వికృత పరిపాలనకు పరాకాష్ట కాదా అంటూ ప్రశ్నించారు. హైకోర్టులో జగన్మోహన్ రెడ్డి వేసిన స్టే పిటిషన్ కొట్టేసి రాజధాని ఫైల్స్ సినిమా ఆడడానికి ఉత్తర్వులు జారీ చేయడం జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు లాంటి గుణపాఠమన్నారు. ఇకనైనా రాష్ట్ర ముఖ్యమంత్రి తన తీరును మార్చుకోవాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి, వెంకటేష్ యాదవ్, చిత్తూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, నాయకులు సురేష్, రవి పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో గ్రామీణ బంద్ కు మద్దతుగా ర్యాలీ



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** దేశానికి అన్నం పెట్టే రైతన్నలను ఆదుకునేందుకు అన్ని పంటలకు పెట్టుబడిపై 50 శాతం లాభంతో మద్దతుధర గ్యారంటీ చట్టం(ఎంఎస్పీ) చేయాలని కార్మిక, కర్షక సంఘాలు డిమాండ్ చేశాయి. వ్యవసాయ నల్ల చట్టాల రద్దు తో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమానికి బాసటగా శుక్రవారం శ్రీకాళహస్తిలో కార్మిక, కర్షక సంఘాల నాయకులు, రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వ అధికారాన్ని చేపట్టాక వ్యవసాయం, ఉపాధి రంగాలను నీరుగార్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు రామిశెట్టి వెంకయ్య అన్నారు. వ్యవసాయాన్ని, కార్మిక రంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టేందుకు నల్ల చట్టాలను ప్రవేశపెట్టిందనీ, లేబర్ కోడ్ లను రద్దు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయాన్ని లాభసాటి చేయాలంటే స్వామినాథన్ సిఫార్సులను అమలు చేయడంతో పాటు నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకులు గంధం మణి, వెంకటేష్, వేణు, రాజా, ఏఐటీయూసీ నాయకులు మించల శివకుమా తదితరులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో

# ఘనంగా రథ సప్తమి వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**...తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో, తి.తి.దే.చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, కార్యానిర్వాహణాధికారి ఏ. వి. ధర్మారెడ్డి, జే. ఈ.వో. వీర బ్రహ్మం ఆశీస్సులతో, శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో శుక్రవారం రథ సప్తమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయంకళాశాల ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు గణపతి పూజ చేసి, సూర్యోదయ సమయమున సూర్య భగవానుడికి ఆదిత్య పూజానామావాళితో పూజలువిద్యార్థులు, అధ్యాపకులతో కలిసి నిర్వహించారు. అయన మాట్లాడుతూ రథసప్తమి సూర్యుణ్ణి ఆరాధించే పండుగని, ఈ రోజు సూర్యుణ్ణి ఆరాధించడం మహా పుణ్యఫలమనీ,ఆరోగ్యదాయకమనీ చెప్పారు. ఈ రోజు తిరుమలలో బ్రహ్మోత్సవము వలె అన్ని వాహనములలో శ్రీవేంకటేశ్వర స్వామి భక్తులకు దర్శనమిస్తారన్నారు. గరికపాటి రమేష్ బాబు రథ సప్తమి విశిష్టతను వివరించారు. డా. పి. ఎస్. ఆనంద రావు, యోగా గురువు చే విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. ఆదిత్య శర్మ, ప్రవచన కర్త, శ్రీవేంకటేశ్వర సంగీత నృత్య కళాశాల, వారు ప్రవచిన సూర్యోపాసన గావించారు. బాల మందిరం విద్యార్థులు ఆదిత్య హృదయమును పఠించారు. పలువురు వక్తలు రథసప్తమి విశేషములు తెలియజేసారు. ఈ కార్యక్రమములో డి.పి.పి. సంచాలకులు డి. వి. జి. ఏ. సోమయాజులు గారు, ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. రాజ గోపాల్, ప్రోగ్రామ్ అసిస్టెంట్ ఎస్. కోకిల, అధ్యాపకులు పి. ప్రియవర్ధన్ బాబు, వై. గంగాధర్ రావు, డా. కే. వి. రమణమ్మ, డా. వి. లక్ష్మీ ప్రసన్న, డా. సి. ఎల్. చెన్నా రెడ్డి, సి. శ్రీనివాసులు నాయుడు, లోకేష్ రెడ్డి, పాల్గొన్నారు.



మొదటిపేజీతరువాయి....

## చిత్తూరు ఎంపీ రేసులో డా. సురేంద్రబాబు

గుండ్లూరు సురేంద్రబాబు ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇండియన్ అకాడమీ అఫ్ పిడియాట్రిక్స్ విభాగంలో జనరల్ సెక్రెటరీగా, సిఐఎంఎస్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల లో సొంత హాస్పిటల్ అమృత పిల్లల హాస్పిటల్ ప్రారంభించి పేదల వైద్యుడిగా పేరు పొందారు. అయన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలోని కొత్తపల్లిలోని ఒక పేద దళిత కుటుంబంలో జన్మించారు. ఓ వైపు కూలీ పనులు చేసుకుంటూనే తన చదువును కొనసాగించారు. గ్యారంపల్లి గురుకుల పాఠశాలలో చేరిన సురేంద్రకు 2000 సంవత్సరంలో జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో 600 లకు గాను 545 మార్కులతో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించి 2001 లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిభ అవార్డును అందుకున్నారు. చిత్తూరు వివేకానంద జూనియర్ కళాశాలలో చేరి ఇంటర్ లో 93.7 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. గ్రామ పెద్దలు కొంత ఆర్థిక సహాయం ఎంసెట్ లాంగ్ టర్మ్ కోచింగ్ లో చేరి 2005 సంవత్సరంలో ఉస్మానియా వైద్య కళాశాలలో వైద్య విద్యలో ఫ్రీ సీటును సాధించారు. 2006లో యుఎస్ఎకు చెందిన అంగిరాస్ ఫౌండేషన్ నుంచి మెరిట్ స్టూడెంట్ స్కాలర్షిప్ అవార్డు పొందారు. స్వామి వివేకానంద రచనలు ఇచ్చిన స్ఫూర్తి, ప్రేరణతో అతనిలో ఉన్న ఉన్నత భావాలు, మహోన్నత ఆశయాలు, కృషి, పట్టుదల అతడిని నాయకత్వం వైపు నడిపించాయి. 2007 లో యజ్ఞ అనే ఎన్ జి ఓ ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. యజ్ఞ ద్వారా చాలా మంది నిరుపేద అనాధ పిల్లలకు ఆశ్రయం, ఆవాసం కల్పిస్తున్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను గుర్తించి ఉస్మానియా వైద్య కళాశాల విద్యార్థులు సురేంద్ర బాబును 2007 సంవత్సరంలో 'ఓఎంఎస్ డి' కు ప్రెసిడెంట్ గా ఎంపిక చేశారు. తన ఆధ్వర్యంలో ప్రతీ ఏటా జాతీయ యువజన దినోత్సవ వేడుకలు ఉస్మానియాలో ఘనంగా నంగా జరిపించారు. 2008 వ సంవత్సరంలో 'జూడా'లో కీలక పాత్ర పోషించారు. వీటితో పాటు ఆరోగ్య భారతి, సేవా భారతి లో వాలంటీర్ గా పని చేశారు. ప్రతి యేటా గణేష్ పండగను ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఘనంగా జరిపించి యువతలో జాతీయవాదానికి బీజాలు వేసారు.తన ఎం బి బి ఎస్ విద్యను పూర్తి చేసి, ఒక సంవత్సరం కేరళలోని తిరూర్ నర్సింగ్ హోమ్ లో డాక్టర్ గా పని చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ లోని ఎర్రగడ్డ చెస్ట్ హాస్పిటల్ లో టీబీ వ్యాధిగ్రస్తుల వార్డులో కూడా పని చేశారు. ఆ తర్వాత 2015 వ సంవత్సరంలో దేశంలోనే ప్రముఖమైన పి జి చండీఘర్ లో ఎం డి పీడియాట్రిక్స్ లో సీటు సంపాదించారు. 2018 సంవత్సరంలో తన పి జి విద్యను పూర్తి చేసుకుని 2019 సం.లో తెలంగాణ రాష్ట్రం రాజన్న సిరిసిల్ల లో సొంత హాస్పిటల్ "అమృత పిల్లల హాస్పిటల్" ప్రారంభించి పేదల వైద్యుడిగా పేరు పొంది వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ సమాజానికి ఇంకేదయినా చేయాలనే సంకల్పంతో విద్య, వైద్యం, స్ఫూర్తి లక్ష్యంగా 2020 జనవరి నెలలో " నరేన్ ఫౌండేషన్" పేరుతో ఒక ఎన్ జి ఓ ను స్థాపించారు. ఈ ఫౌండేషన్ ద్వారా ప్రతి సంవత్సరం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవ వేడుకలు జరుపుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతలో స్ఫూర్తిని నింపుతున్నారు. దుబ్బాక ఊరిలో వివేకానంద పిల్లల హాస్పిటల్ మరియు అమృత జనరల్ హాస్పిటల్ స్థాపించారు. అలాగే ముస్తాబాద్ లో సోమశేఖర పిల్లల హాస్పిటల్, పెద్దపల్లిలో వివేకానంద పిల్లల హాస్పిటల్ స్థాపించి అతి తక్కువ ఖర్చుతో అధినిక వైద్య సేవలు అందిస్తున్నారు. వీటితో పాటు సిరిసిల్ల జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో అధునాతన వైద్య సదుపాయాలు కలిగిన కార్పొరేట్ హాస్పిటల్స్ కి ధీటుగా "హిమాన్ని అడ్వాన్స్ %ఐ% నియోనటల్ ఇంటెన్సివ్ కేర్ సెంటర్" ప్రారంభించి పిల్లలందరికీ అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. 2022 సం. లో ఈ హాస్పిటల్స్ అన్నింటికీ "జయ వారాహి గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్" అనే పేరు పెట్టి ఒకే గొడుగు కిందికి తెచ్చి ఆధునిక వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుకే అందిస్తున్నారు. అంతే కాకుండా ఈ హాస్పిటల్స్ ద్వారా ఎంతో మందికి జీవనోపాధిని కల్పిస్తూ ప్రజలందరికీ నిరంతర వైద్య సేవలను అందిస్తున్నారు. వివిధ గ్రామాల్లో ఇప్పటి వరకు మొత్తం 50 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి మందులను అందించారు. ఇలాంటి సేవాదృక్పథం ఉన్న వ్యక్తులు రాజకీయంగా ఎదిగి తమ సేవలను మరింత విస్తరించాలని ఆశిద్దాం.

## అంగన్వాడీల అభివృద్ధికి కృషి

అంగన్వాడి కార్యాలయానికి తిరిగి అధికారంలోకి వచ్చిన వెంటనే భవనాలు పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు. ప్రభుత్వం నవరత్నాలు పేదలకు వరం లాంటిదన్నారు, రానున్న ఎన్నికల్లో తమ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. అనంతరం మంత్రిని ఎంపీపీని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు, మండల ప్రత్యేక అధికారి త్రిశూల్, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, తాసిల్దార్ పుష్పకుమారి, సిడిపిఓ పద్మ సునంద, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు పాల్గొన్నారు.

## రథసప్తమి రోజున భక్తులకు శ్రీ గోవిందరాజస్వామి కటాక్షం



**తిరుపతి, (రెవెన్యూ) మేజర్ న్యూస్...** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లు వాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహన సేవలు ప్రారంభమయ్యాయి. వరుసగా సూర్యప్రభ, హంస, హనుమంత, పెద్దశేష, ముత్యపుపందిరి, సర్వభూపాల వాహనాలపై స్వామివారు భక్తులకు కనువిందు చేశారు. సాయంత్రం 7 నుండి రాత్రి 8.30 గంటల వరకు విశేషమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు శ్రీ మోహన్ రావు, శ్రీ నారాయణ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ధనంజయ పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు అభినందనలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం ఎంపీడీవోగా పురుషోత్తం శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. వెదురుకుప్పం ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న ప్రేమ్ రాజ్ కుమార్ ఎన్నికల నిమిత్తం బదిలీ కావడంతో అతని స్థానంలో ఈవోపీఆర్డిగా పనిచేస్తున్న పురుషోత్తంకు ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. దీంతో మండలంలోని డిడివోలు, కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది అభినందనలు తెలిపి సన్మానించారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కృత్తిక పూజలు



**కార్వేటినగరం, మేజర్ న్యూస్ :** పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో ఉదయం ఆల యంలో అభిషే క ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఆల యం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవ రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డేటా సైన్స్ ఎంతో ఉపయోగకరం : సదస్సులో వక్తలు ఉద్ఘాటన



సదస్సులో పాల్గొన్న వక్తలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యారంగంలో చోటుచేసుకుంటున్న మార్పులకు డేటా సైన్స్ ఎంతో ఉపయోగకరమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం స్టాటిస్టిక్స్ విభాగంలో "మోడ్రన్ స్టాటస్టిక్స్ ఫర్ రీసెంట్ డెవలప్మెంట్స్ ఇన్ డేటా సైన్స్ టెక్నిక్స్" అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ పరిశోధన డీన్ ఆచార్య ఎస్. విజయభాస్కర్ రావు హాజరై ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ డైటా సైన్స్ అవశ్యకత, అవకాశాలు, బిగ్ డేటా విశ్లేషణ, ఈకోర్సుల్లో వస్తున్న మార్పులను వివరించారు. ఇటలీకి చెందిన ప్రొఫెసర్ మైఖెల్ గాలో తన ప్రసంగంలో విదేశాల్లో సాంఖ్యక శాస్త్ర విస్తృతి, డేటా సైన్స్ రంగంలో వస్తున్న మార్పులు, పురోగతిని వివరించి, టెన్సార్ ఆఫ్ డేటా అనాలసిస్'అనే అంశంపై ప్రసంగించారు. సదస్సు కార్యనిర్వహక డైరెక్టర్ డా. బి. సరోజమ్మ మాట్లాడుతూ వివిధ ప్రాంతాలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకులు తమ పరిశోధన పత్రాలు పంపారన్నారు. రెండు రోజుల పాటు డేటా సైన్స్ టెక్నిక్స్ అనే అంశంపై ఫలవంతమైన చర్చ కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంఖ్యక శాస్త్ర పితామహుడు ప్రొఫెసర్ ఆర్ఏ ఫిషర్ 134వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ విశ్రాంత ప్రొఫెసర్ దత్తాత్రేయ రావు, ఎస్వీయూ విశ్రాంత ప్రొఫెసర్ పి.బాలసిద్ధముని, పాండిచ్చేరి యూనివర్సిటీ మ్యాథమేటికల్ సైన్స్ డీన్ పి .తిరుపతిరావు, అధ్యాపకులు ప్రొఫెసర్ ఎస్. వెంకట్రమణారెడ్డి, డాక్టర్ కే.మురళీ, డాక్టర్ పి.రా మకృష్ణారెడ్డి, డాక్టర్ ఎం.నరేష్, పాల్గొన్నారు.

## వాలంటీర్‌కు ఘన సన్మానం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** వాలంటీరుగా ఉత్తమ సేవలందించి సేవరత్న అవార్డును గెలుచుకున్న చంద్రగిరి మండలం అగరాల పంచాయతీ మొగిలి సోమశేఖర్‌ను పలువురు ఘనంగా సత్కరించారు. ప్రతి నెల టెస్ట్ మోనియాలను అప్లోడ్ చేయడంతో బెస్ట్ టెస్ట్ మోనియల్ అవార్డు కూడా ఇతనికి లభించింది. ఈ సందర్భంగా చంద్రగిరి మండలం అగరాల సర్పంచ్ అగరాల భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి దక్షిణ మండల అధ్యక్షులు అగరాల దేవారెడ్డి, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ఘనంగా సోమశేఖర్‌ను సత్కరించారు ఈ సందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ సేవ చేసేందుకు సహకరించిన సర్ప ంచ్ అగరాల భాస్కర్ రెడ్డికి, అగరాల దేవా రెడ్డికి అధికారులకు నాయ కు లకు కృతజ్ఞతలు తెలియజేశారు. క్రమం తప్పకుండా 100 శాతం పెన్షన్లు పంపిణీ, పెన్షన్లు తీసుకునే వారితో టెస్ట్ మోనియల్ చేసి అప్లోడ్ చేయడం తోనే అవార్డు వచ్చిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తూ, ఏ ఒక్కరూ అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకం అందలేదన్న అపవాదును పొందలేదన్నారు. తనపై ఎంతో అభిమానం చూపిస్తున్న అగరాల ప్రజలకు రుణపడి ఉంటానని సోమశేఖర్ తెలియజేశారు.

## ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్ :** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు సోమనాథ్, ప్రధాన కార్యదర్శి హరిబాబు, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న యువకునికి ఆర్థిక సహాయం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ రాజా వీధిలో కాపురం ఉన్న కరుణ జీర్ణకోస వ్యాదితో బాధపడుతూ ఆరోగ్యశ్రీ కూడా వర్తించని పక్షంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతూ తిరుపతి నందు చికిత్స ను పొందుతున్న సందర్భంగా సహృదయ సేవా సమితి తరపున మొదటి విడతగా 15 వేల రూపాయల ఆర్థికసహాయం అందించడం జరిగింది. సహృదయులుఅందించినటు వంటి రూ.5000వారి కుటుంబానికి అందించడం జరుగుతుందన్నారు.

# బీజేపీని గద్దె దించకుంటే.. దేశానికి చీకటి రోజులు తప్పవు!




### ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం

**తిరుపతి (అర్బన్) ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)...** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించకుంటే దేశానికి చీకటి రోజులు తప్పవని ఐ ఎఫ్ టి యు తిరుపతి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా తిరుపతిలో భారీ ర్యాలీ, పూర్ణకుంభం సర్కిల్ వద్ద రాస్తారోకో జరిగింది. ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియుసి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఎం, సిపిఐ ఇతర వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబే ద్కర్ విగ్రహం వద్ద నుంచి పూర్ణ కుంభం సర్కిల్ వరకు జరిగిన ర్యాలీలో కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వా ల విధానాలను నిరసిస్తూ నినా దాలు చేశారు. అనంతరం పూర్ణ కుంభం సర్కిల్ వద్ద ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశం బిజెపి పాలనలో గడ్డు పరిస్థితు లను ఎదుర్కోబో తోందని అన్నారు. కార్మికుల, కర్షకుల హక్కులను కాలరాసే చట్టాలను బలవంతంగా తీసు కువచ్చి అమలు చేయాలని మోడీ ప్రభు త్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసేలా రా ష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ,టిడిపి, జనసేన పార్టీలు వ్యవహరి స్తున్న తీరు దారు ణమన్నారు. కార్మికుల,రైతుల,రాష్ట్ర ప్రజల ప్రయో జనాలను మోడీ కాళ్ల వద్ద పెట్టి తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కో సం పాకులాడు తున్నారని ఆరోపిం చా రు. ఢిల్లీలో రైతుల ముట్టడి ప్రారంభమై ందని ఇది కేంద్రం మెడలు వంచేదాకా కొనసాగుతుందని తెలిపారు. ఈ నేపథ్య ంలో వారి పోరాటానికి మద్దతుగా దేశ వ్యాప్తంగా అన్ని రైతు,కార్మిక రైతు సం ఘాలతో కలిసి చేపట్టిన భారత్ బంద్ వి జయవంతం అవుతుందన్నారు. భవిష్య త్తులో బిజెపి కనుమరుగవుతుందని తెలిపారు .పోరాట స్ఫూర్తి కనబరిచిన రై తులు, కార్మికులు,పేద ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కుడు విజయ్ కుమార్, జె.గంగాదేవి ,రాజ గోపాల్, పిడిఎస్యు నాయకులు మహేష్ కుమార్,ధన శేఖర్ అలాగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తిరుచ్చి వాహనంపై ఊరేగిన చిన్ని కృష్ణుడు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో రథసప్తమి సందర్భంగా ఉదయం ఆలయంలో సుప్రభాత సేవతో మేల్కొల్పి, శుద్ధి ,తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన, మొదటి గంట, ఉత్సవర్ల సమర్పణ, ఉత్సవ మూర్తులు సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు, ఊరేగింపు ముందు కోలాటాలు నిర్వహించారు, అనంతరం మూలవలకు అభిషేకం సమర్పణ రెండో గంట, సర్వదర్శన రాత్రి గంట శుద్ధి ఏకాంత సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం చుట్టూ విద్యుత్ ఏర్పాటు చేశారు. బెంగళూరుకి చెందిన చక్రధర్ భక్తులకు ఊరేగింపుతో పాటు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణస్వామికి మద్దతుగా బైక్ ర్యాలీ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా మూడోసారి పోటీ చేయుచున్న నారాయణ స్వామికి మద్దతుగా ఎన్నికలకు సిద్ధం కార్యక్రమాన్ని వెదురుకుప్పం మండలంలోని వైసీపీ నాయకులు భారీగా శుక్రవారం స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. అనంతపురం జిల్లాలో ఫిబ్రవరి 18న జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిద్ధం సభకు ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి హాజరుకానున్న నేపథ్యంలో మద్దతుగా బైక్ ర్యాలీని నిర్వహించినట్లు వైసీపీ నాయకులు తెలిపారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ఓడించడానికి సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. జగనన్న సారథ్యంలో రాష్ట్రంలో తిరిగి వైసిపి పాలన చేపట్టనున్నట్లు వారు చెప్పారు. గిరిగిదన గ్రామం నుండి పచ్చికాపలం, వెదురుకుప్పం, పాత గుంట, నల్ల వెంగనపల్లి మీదుగా జక్కి దొన వరకు సుమారు 20 కిలోమీటర్ల వరకు స్కూటర్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభ రెడ్డి, గృహ సారథుల మండల కన్వీనర్ బట్టి సుబ్రహ్మణ్యం సాధ్యంలో స్కూటర్ ర్యాలీ జరిగింది. స్కూటర్ ర్యాలీలో సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా వెళ్లారు.

## ప్రతి కుటుంబానికి వైఎస్ఆర్ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలి

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి వచ్చిన ఆరోగ్యశ్రీ కార్డులను త్వరితగతన వాలంటర్లు ఆరోగ్య సిబ్బంది పంపిణీ చేయాలని ఎంపీడీవో దేవేంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి కుటుంబానికి 25 లక్షల వరకు వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేసుకోవచ్చు అని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వకుండా గ్రామస్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇప్పటివరకు లబ్ధిదారులకు అందిన జగనన్న గృహాలను గ్రామ సచివా లయాల ద్వారా గ్రామ కార్యదర్శులు, గ్రామ రెవెన్యూ అధికారులు త్వరితగతన రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సమావేశంలో ఈ ఓఆర్ డి సోమశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో.. వైభవంగా రథసప్తమి వేడుకలు..!

**సూర్యప్రభ వాహనంపై శ్రీమన్నారాయణుడు**
**సప్త వాహనాలపై శ్రీవారి చిద్విలాసం**
**ఒక్క రోజు బ్రహ్మోత్సవంతో పరవశించిన భక్తులు**



**(తిరుపతి రూరల్, మేజర్ న్యూస్)...** తుమ్మలగుంటలోరథసప్తమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మొట్ట మొదటిగా సూర్యప్రభ వాహన ంపై సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడు భక్తులకు దర్శ నమిచ్చారు. శుక్రవారం సూర్య జయంతిని పురస్కరించుకొని 'రథస ప్తమి' ఉత్సవాన్ని ఆగమ శాస్త్రోక్త ంగా నిర్వహించారు. ప్రతి ఏటా మాఘ శుద్ధ సప్తమి నాడు ఈ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. ఒకే రోజున శ్రీ మలయప్ప స్వామివారు సూర్యప్రభ, చిన్నశేష, గరుడ, హనుమ, కల్పవృక్ష, సర్వభూపాల, చంద్రప్రభ వాహనాలపై అనుగ్రహించడం విశేషం. రథసప్తమి పర్వదినాన సూర్యోదయం నుండి చంద్రోదయం వరకు సప్త (ఏడు) వాహనాలపై స్వామి వారిని ఊరేగించారు. శ్రీవారి ఆలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం పుష్కరిణిలో చక్రస్నానం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి రథసప్తమి వేడుకలలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, చెవిరెడ్డి లక్ష్మీలతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. సాక్షాత్తు కలియుగ వేంకటేశ్వర స్వామి వారి వాహన సేవలను తిలకించేందుకు వచ్చిన భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామి దర్శనం చేసుకున్నారు.

**వైభవం.. సూర్య ప్రభ వాహనం..** రథసప్తమి వాహనసేవల్లో అత్యంత ప్రధానమైనది సూర్యప్రభవాహనం. శ్రీ కల్యాణ వెంకన్న ఆలయం వద్దనున్న అలంకార మండపం ముందు శ్రీమలయప్ప స్వామివారిని సూర్యప్రభవాహనంపై వేంచేపు చేశారు. అనంతరం ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకుని రాగా సర్వలోకాలకు చైతన్యం కలిగిస్తూ ఉదయించే శ్రీ సూర్య భగవానుడు తన ఉషారేఖలను ఉదయం 6.55 గంటలకు శ్రీవారి పాదాలపై ప్రసరించి అంజలి ఘటించిన సమయంలో భక్తులు పెద్ద ఎత్తున గోవింద నామ స్మరణ చేస్తూ భక్తితో నమస్కరించారు.

**రథ సప్తమి రోజున భక్తులకు**

## శ్రీ గోవిందరాజస్వామి కటాక్షం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామి, అమ్మవార్లు వాహనాలపై ఊరేగి భక్తులను కటాక్షించారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలకు శ్రీచక్రత్తాళ్వార్‌ను ఊరేగింపుగా శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలోని ఆళ్వారు తీర్థానికి వేంచేపు చేసి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం ఉదయం 5.30 గంటలకు సూర్యప్రభ వాహనంతో వాహన సేవలు ప్రారంభమయ్యాయి. వరుసగా సూర్యప్రభ, హంస, హనుమంత, పెద్దశేష, ముత్యపుపందిరి, సర్వభూపాల వాహనాలపై స్వామి వారు భక్తులకు కనువిందు చేశారు. సాయంత్రం 7 నుండి రాత్రి 8.30 గంటల వరకు విశేషమైన గరుడ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్లు మోహన్ రావు, నారాయణ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో

# రథసప్తమి వేడుకలు

**సప్త వాహనాలపై విహరించి అభయమిచ్చిన సిరుల తల్లి.... అమ్మవారి సేవలో తరించిన భక్తులు.**



**తిరుచానూరు(మేజర్‌న్యూస్):** ప్రత్యక్ష భగవానుడు శ్రీ సూర్యనారాయణ జయంతి (రథసప్తమి) వేడుకలు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మినీ బ్రహ్మోత్సవముగా పిలవబడే ఈ వేడుకలలో శ్రీ పద్మావతి అమ్మవారు ఏడు వాహనలపై విహరించారు. ఉదయం అమ్మవారి మూల మూర్తులకు సహస్రనామార్చన, నిత్యర్చన, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. రథసప్తమి ఉత్సవంలో భాగంగా ఉత్సవమూర్తులను వాహన మండపానికి వేంచేపు చేశారు. ఆ తర్వాత మొదటి వాహనముగా సూర్యప్రభ వాహనంపై అమ్మవారు తిరుమాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహించారు. భానుని కిరణాలు సూర్యప్రభ వాహనంలో కొలువైన అమ్మవారిపై ప్రసరించడాన్ని భక్తులు దర్శించుకుని ఆనందపరవశులయ్యారు. అమ్మవారికి కర్పూర నిరాజనాలు పట్టి తమ మ్రొక్కులు తీర్చుకున్నారు. ఆ తర్వాత వరుసగా శ్రీ పద్మావతి అమ్మవారు హంస, అశ్వ, గరుడ ,చిన్న శేష వాహనములపై విహరించి భక్తులకు కనువిందు చేశారు. సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు అమ్మవారికి స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, చందనంలతో అమ్మవారిని విశేషంగా అభిషేకించారు.ఆ తరువాత సాయంత్రం 6 గంటల నుండి అమ్మవారు చంద్రప్రభ, గజ వాహనంపై దర్శనమిచ్చారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీసూర్య నారాయణస్వామివారి ఆలయంలో ఉదయం 6 గంటలకు స్వామివారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి మాట్లాడుతూ ప్రత్యక్ష భగవానుడు శ్రీ సూర్య నారాయణ పుట్టినరోజున సప్త వాహనములపై అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా దుఃఖాలు తొలగి సకల సౌభాగ్యాలు కలుగుతాయని అని అన్నారు. రథసప్తమి ఊరేగింపులో టీటీడీ హిందూ ధర్మప్రచారపరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల బృందాల కోలాటాలు, చెక్కభజనలు, భక్తులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ గోవిందరాజన్, ఏ.ఈ.ఓ రమేష్ , ఆలయ సీనియర్ అర్చకులు బాబు స్వామి,సూపరింటెండెంట్ మధుసూదన్,శేషగిరి, ఏ.వీ.ఎస్.ఓ సైలేంద్రబాబు విజిలెన్స్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ ఆలయ ఇన్స్పెక్టర్లు గణేష్, ప్రసాద్, సుభాస్కర్ తిరుచానూరు సి.ఐ శ్రీకాంత్ రెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్లు చిరంజీవి, వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో**

# ఎడెక్స్ కోర్సులు ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎడెక్స్ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తాడేపల్లి నుండి వర్చ్యువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమం తిరుపతి డిస్ట్రిక్ట్ కలెక్టరేట్లో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌కి శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫ్. యన్. రజని పాల్గొన్నారు. ఎడెుక్స్ కోర్సులు గురించి వాటి ప్రాముఖ్యతల గురించి మీడియాకు ఈ విధంగా తెలియచేసారు. ఎడెుక్స్, ఉన్నత విద్యాశాఖ సంయుక్తంగా టీచింగ్, లెుర్నింగ్ కోసం కొత్త టెక్నాలజీ, బోధన విధానాలను రూపొందించాయి. హార్వర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, కొలంబియా, న్యూయార్క్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైనాన్స్, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక వర్సిటీల నుంచి వివిధ కోర్సుల్లో ఏపీ విద్యార్థులు సర్టిఫికేషన్లు సులభంగా పొందొచ్చు. తద్వారా మంచి వేతనాలతో కూడిన జాతీయ, అంతర్జాతీయ ఉద్యోగాలను సాధించేలా ప్రోత్సహిస్తోంది. కరిక్యులమ్‌లో భాగంగా ఎడెక్స్ కోర్సులకు అంతర్జాతీయ వర్సిటీలే ఆన్‌లైన్‌లో ఎగ్జామ్స్ నిర్వహించి సర్టిఫికెట్లు అందిస్తాయి. ఆ క్రెడిట్స్ మున కరిక్యులమ్‌లో భాగమవుతాయి. తద్వారా ఏపీ విద్యార్థులు గ్లోబల్ స్టూడెంట్స్‌గా ఎదుగుతారు. ప్రొఫెషనల్, సంప్రదాయ డిగ్రీ విద్యలో లోటుపాట్లను సరిచేసి స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులను అందించడం ద్వారా నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధిలో ఎడెక్స్ ఎంతో ఉపయోగపడనుంది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ రెండో సంవత్సరం సియస్సి చదువుతున్న ప్రగతి జైశ్వాల్, జగనన్న విద్య మరియు వసతి దీవెన లబ్ధిదారు. ఈమె ఇదివరికే ఎడెక్స్ కోర్సును ఆరు వేల రూపాయలు చెల్లించి అభ్యసించారు. ఇప్పుడు గవర్నమెంట్ ఫ్రీగా విద్యార్థులకు ఈ కోర్సులను అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసారు. ఇది వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడుతుంది. నేపాల్ పర్యటనలో ఉన్నటువంటి వైస్ ఛాన్సలర్ ప్రొఫ్. డి భారతి ప్రగతి జైశ్వాల్‌ను అభినందించి హర్షం వ్యక్తం చేసారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం లో వివిధ విభాగాధిపతులు విద్యార్థినులు వర్చ్యువల్‌గా పాల్గొన్నారు.

## సూర్యప్రభ వాహనంపై శ్రీసంతాన సంపద వెంకటేశ్వరస్వామి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...** విక్రుతమాలలో వెలసిన శ్రీసంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జామునే సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపిన అర్చక స్వాములు కైంకర్యాలను పూర్తి చేసి... సూర్య భగవానుడి రాక కోసం వెంకటేశ్వర స్వామి ఉత్సవర్లను సూర్యప్రభ వాహనంపై వెంచేపు చేశారు. సూర్య భగవానుడి లేలేత కిరణాలు శ్రీస్వామి వారి పాదాలను స్పృశించే సమయంలో భక్తులు భక్త పారవశ్యంతో మునిగిపోయారు. అనంతరం స్వామివారికి సూర్యప్రభ వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రథసప్తమి సందర్భంగా ప్రత్యేక



ఏర్పాట్లు చేశామన్నారు. సూర్యప్రభ వాహనంపై చిద్విలాస మూర్తిలా స్వామి వారు భక్తులను అనుగ్రహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర ప్రసాద్, శివ ప్రసాద్‌ము నిక్రుష్ణియ్యా, హేమక్షియుగంధర్, మురళి, ముని కృష్ణయ్యా, హేమాక్షి, శివా రెడ్డి, జనార్ధన్ నాగయ్య,పవన్, ప్రజలు పాల్గొన్నారు.

**తిరుచ్చిపై**

## శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి అభయం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సూర్యజయంతిని పురస్కరించుకొని శ్రీనివాసమంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో రథసప్తమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి సుప్రభాతంలో మేల్కొలిపి, తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహించారు. బంగారు తిరుచ్చిపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.

## సిపిఎస్,జిపిఎస్ స్థానంలో ఓపిఎస్ ప్రవేశపెట్టండి!

**సీఎంకు టీటీడీ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి**



**తిరుపతి(అర్బన్) ఫిబ్రవరి 16 (మేజర్ న్యూస్)** సిపిఎస్ జిపిఎస్ లస్థానంలో ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చీర్ల కిరణ్ సీఎం జగన్ మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఈ మేంకు తాడేపల్లిలోని సీఎం చాంబర్ నందు జగన్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ.. పిఆర్సి ఆలస్యం అవుతున్నందున ఐఆర్ ను ప్రకటించాలని, ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఎ లను మంజూరు చేయాలని,సిపిఎస్ జిపిఎస్ స్థానంలో పాత పెన్షన్ ప్రవేశపెట్టాలని, కాంట్రాక్టు ఉద్యోగులను జీవో నెం:114 ప్రకారం త్వరగా రెగ్యులరైజేషన్ చేయాలని,తితిదేకి సంబంధించి ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను త్వరతరగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది

# వైభవంగా రథసప్తమి వేడుకలు



తేజో నిధి, సకల రోగ నివారకుడు, ప్రకృతి చైతన్య ప్రదాత అయిన సూర్యుని వాహనంగా అధిరోహించి భక్తులను కటాక్షించారు శ్రీ మలయప్ప స్వామివారు. రథసప్తమిని పురస్కరించుకొని శుక్రవారం తిరుమాఢ వీధుల్లో విహరిస్తూ శ్రీ మలయప్ప స్వామి సూర్యప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. తిరుమాఢ వీధుల్లో విహరిస్తున్న మలయప్ప స్వామివారిని దర్శించుకునేందుకు అశేష సంఖ్యలో భక్తులు తిరుమాఏ వీధులు చేరుకుని గోవిందుడికి మంగళ హారతులు పలికారు. రథసప్తమి వేడుకల్లో ప్రథమ వాహనంగా సూర్య నారాయణుడు సూర్య ప్రభామధ్యస్థుడై దివ్యకిరణ కాంతుల్లో ప్రకాశిస్తూ సూర్యప్రభ వాహనంలో దర్శనమిచ్చారు. సూర్యుడు సకలరోగ నివారకుడు, ఆరోగ్యకారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. ఔషధీపతి అయిన చంద్రుడు కూడా సూర్యతేజం వల్లనే ప్రకాశిస్తూ వృద్ధి పొందుతున్నారు. ఈ ఉత్సవంలో శ్రీవారి చుట్టూ ఉన్న సూర్యప్రభ సకల జీవుల చైతన్యప్రభ, సూర్యమండల మధ్యవర్తి శ్రీమన్నారాయణుడే. అందుకే సూర్యున్ని సూర్య నారాయణుడు అని కొలుస్తున్నాం. ఇంతటి మహాతేజః పూర్ణమైన సూర్యప్రభ వాహనంలో ఉండే సూర్యనారాయణుడిని దర్శిస్తే ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతాన సంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పురాణాలూ పేర్కొంటున్నాయి. ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహనసేవ మొదలైంది. అక్కడి నుండి ఆలయ వాయువ్య దిక్కుకు చేరుకున్నారు శ్రీవారు. సూర్యోదయాన భానుడి తొలికిరణాలు శ్రీ మలయప్ప స్వామి వారి పాదాలను స్పృశించాయి. ఈ ఘట్టంను కనులారా తికలించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. ఆలయ మాడ వీధులంతా గోవిందా అనామ స్మరణతో మారుమ్రోగింది. అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి హారతి సమర్పించారు. అదే సమయంలో గ్యాలరీల్లో వేచివున్న భక్తులు గోవిందనామ స్మరణలతో స్వామివారిని దర్శించి అపూర్వంగా భావిస్తారు. ఇక 108 సార్లు ఆదిత్య హృదయం పిల్లలచే పఠించడం అనవాయితీగా వస్తుంది.



**గరుడ వాహనంపై జగత్ రక్షకుడు ...**

శ్రీ మలయప్ప స్వామివారి వాహన సేవలలోనే అత్యంత ప్రధానమైన గరుడవాహనం, రథసప్తమి వేడుకల్లో మూడవ వాహనంగా గరుడాళ్వార్‌పై అధిరోహించిన మలయప్పస్వామి నాలుగు మాడా వీధులలో ఊరేగుతు భక్తులకు దర్శనమిచ్చారు. వజ్రవైడూర్యాల ధగధగలతో శ్రీనివాసుడు తిరువీధులలో దేదీప్యమానంగా వెలుగొందాడు. స్వామి వారికి ప్రధాన వాహనం గరుడుడు. అందుకే గరుడిని ప్రథమ భక్తుడని కూడా అంటారు. గరుడ వాహనంపై ఊరేగే స్వామి దర్శనం ఎంతో మంగళకరం, శుభప్రదం....ఆశేష సంఖ్యలో హాజరైన భక్తుల గోవింద నామస్మరణల మధ్య శ్రీవారి గరుడవాహన సేవ వైభవోపేతంగా సాగింది.

**శాస్త్రోక్తంగా చక్రధారుడి చక్రస్నానం...**

తిరుమల శ్రీవారి ఆలయంలో రథసప్తమి వేడుకలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ మధ్యాహ్నం రెండు గంటల నుండి మూడు గంటల నడుమ చక్రస్నాన మహొాత్సవాన్ని శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. శ్రీవారి పుష్కరిణిలో శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు ప్రత్యేక తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సుదర్శన చక్రాన్ని పవిత్ర పుష్కరిణీలో ముంచి, స్నానం చేయించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. వీటిని శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమయుక్తంగా స్నపనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపనిషత్తు మంత్రములు, దశశాంతి మంత్రములు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రములు, దివ్య ప్రబంధంలోని అభిషేక సమయంలో అనుసంధానము చేసే వేదాలను టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేశారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను శ్రీశ్రీశ్రీ పెద్ద జీయ్యంగార్, శ్రీశ్రీశ్రీ చిన్న జీయ్యంగార్లు పఠించారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.. అన్ని సేవలూ సఫలమై – లోకం క్షేమంగా ఉండడానికీ, భక్తులు సుఖశాంతుల్తో ఉండడానికి చక్రస్నానం నిర్వహించారు.

**కల్పవృక్షంపై దర్శనమిచ్చిన కోనేటి రాయుడు**

శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారు కల్పవృక్షవాహానం పై విహరిస్తు భక్తులకు అభయం ఇచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షంపై స్వామివారి వాహన యాత్ర మాడా వీధులలో వైభో గంగా సాగింది. కామితార్థ ప్రదాయినిగా కల్పవృక్షానికి మన పురాణితిహాసాలలో ఓ విశిష్ట స్థానం ఉంది. ఆ కల్పవృక్షాన్ని సైత్తం తన వాహనం చేసుకోగలిగిన శ్రీవారు భక్తుల కొంగు బంగారమన్నది వేరేగా చెప్పాలా.

**సర్వభూపాల వాహనంపై విహరించిన శ్రీవారు...**

సర్వభూపాల అంటే విశ్వానికే రాజు అని అర్థం. అంటే శ్రీవారు సకల దిక్పాలకులకు రాజాధిరాజని భావం. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్ృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వీరందరూ స్వామివారిని తమ భుజస్కంధాలపై, హృదయంలో ఉంచుకుని సేవిస్తారు. తద్వారా వారి పాలనలో ప్రజలు ధన్యులవుతారు అనే సందేశాన్ని స్వామివారు అందిస్తున్నారు.

**చంద్రప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీనివాసుడు**

చంద్రుడు శివునికి శిరోభూషణమైతే ఇక్కడ శ్రీహరికి వాహనంగా ఉండడం విశేషం. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రప్రభ వాహనంపై స్వామిని చూడగానే భక్తుల మనసు ఉప్పొంగుతుంది. భక్తుల కళ్లు వికసిస్తాయి. భక్తుల హృదయాల నుండి అనందరసం స్రవిస్తుంది. ఆధ్యాత్మిక, ఆదిభౌతిక, ఆది దైవికమనే మూడు తాపాలను ఇది నివారిస్తుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, ఈవో ఏవి.ధర్మారెడ్డి, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్, ఎస్పీ మలికా గార్గ్ ఇతర అధికారులు వాహన సేవలో పాల్గొన్నారు.

– తిరుమల, మేజర్‌న్యూస్















## ఆధునిక టెక్నాలజీతో తయారైన పల్సర్ 150 డబుల్ డిస్క్ మార్కెట్లోకి విడుదల




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ లోని ఎంజిబి బజాజ్ షోరూం నందు అత్యంత సాంకేతికతతో కూడిన పల్సర్ 150 డబుల్ డిస్క్ మార్కెట్లోకి తీసుకురావడం జరిగింది. జనరల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పల్సర్ బ్రాండింగ్ తో యువత యొక్క భద్రత సాంకేతికతని దృష్టిలో పెట్టుకొని అత్యంత సాంకేతికతతో కూడిన బ్లూటూత్, కాలింగ్ ఫంక్షన్, 3 మైలేజ్ సెన్సార్, ఫుల్ డిజిటల్ స్పీడోమీటర్ పాటు భద్రత కూడా పెద్దపీట వేయాలని ఏబిఎస్ తో ఈ వెహికల్ మార్కెట్లోకి తీసుకురావడం జరిగింది. కొత్త వాహనం లాంచ్ సందర్భంగా ఆఫర్స్ ను త్వరితగతిన అందిపుచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథి యూనివర్సిటీ క్యాంపస్ సీఐ వి మురళీమోహన్రావు యూనియన్ బ్యాంక్ మేనేజర్ కే వెంకట్ మార్కెట్లోకి వాహనం విడుదల చేశారు. టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు ఆవుల మునిరెడ్డిమాట్లాడుతూ 150 సీసీ లో ఇన్ని ఫీచర్లు, సెన్సర్స్ భద్రతను కూడా దృష్టిలో పెట్టుకొని వాహనాన్ని డిజైన్ చేయడం చాలా హర్షనియమని చెప్పారు.

## సురక్ష పాలన సుధీర్‌రెడ్డికే సాధ్యం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో సురక్ష పాలన రావాలంటే బొజ్జల గోపాల్ పాలన వంటి పాలన రావాలంటే ఒక్క సుధీర్ రెడ్డికే సాధ్యమని టీడీపీ లో చేరడం జరిగిందని తెలిపారు. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి పై వచ్చినటువంటి సినిమాని కూడా నిషేధించే దీని స్థితిలో వచ్చిందని ఈ ప్రభుత్వం అమరావతి రైతులు రాజధాని కోసం ఇచ్చిన భూములు విషయంలో వాళ్ళు పడుతున్న బాధలు కష్టాలను సంబంధించి వచ్చిన సినిమాని జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి రాజధాని ద్రోహం సంబంధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుస్తుందని భయపడి ఈ స్థితికి చేరుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మునస్వామి నాయడు, సుబ్రమణ్య రెడ్డి, చిన్నా రెడ్డి, డీపీ పుష్పనాదన్ , మునయ్య పలువురి నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా వర్సిటీలో వ్యాసరచన పోటీలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ, సెట్విన్ డి.ఎస్.ఏ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యువత పాత్ర" అనే వ్యాసరచన పోటీనిలు "తెలుగు భాష- సంస్కృతి" అనే అంశం పైన కవిత్వ పోటీలను నిర్వహించారు. ఇన్‌చార్జ్ తెలుగు శాఖాధ్యక్షులు డా.వై.సుభాషిణి మాట్లాడుతూ మాతృభాషలో జ్ఞానాన్ని సంపాదించిన వ్యక్తి ఎందులోనైనా అభివృద్ధిని సాధించగలరన్నారు. యువత ప్రతి ఒక్కరూ మాతృభాష పరిరక్షణలో కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా డా.యువశ్రీ, డా.మాధవి, డా.అనురాధ వ్యవహరించారు. ఈ పోటీలల్లో విశ్వవిద్యాలయంలోని తెలుగు, ఎంసీఏ, న్యాయశాఖ, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎం కామ్, ఆంధ్రపాలజీ శాఖల విద్యార్థినులు 60 మంది పాల్గొన్నారు.

## వాహనంతో సహా కర్ణాటక మద్యం స్వాధీనం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** కర్ణాటక రాష్ట్రం నుండి మద్యాన్ని ఆంధ్రలోకి అక్రమంగా తలిస్తున్న ఓ ముఠాను అరెస్టుచేసి సుమారు రెండు లక్షలు రూపాయలు విలువచేసే కర్ణాటక మద్యా న్ని వాహనంతోనహా స్వాధీనం చేసుకున్నట్లు గంగవరం సిఐ క్రిష్ణమోహన్, పెద్దపంజాణి ఎస్సై శ్రీనివానులు తెలిపారు. కర్ణాటక ముళబాగల్- ఆంధ్రా వుంగనూరు రోడ్డులో రాజుపల్లి చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పెద్దపంజాణి మండలం సంవల్లి గ్రామానికి చెందిన నద్దాంహుసేన్, మంజునాథ్, జగదీష్ అనే వ్యక్తులు ఎపి39టిజెడ్5482 ఆటోలో ఆంధ్రా లోకి దాదాపు రెండు లక్షల రూపాయలు విలువ చేసే కర్ణాటక మద్యం ఆక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డారని వారు తెలిపారు. నంవల్లికి చెందిన నద్దాంహుసేన్ ముఠాను ఏర్పాటు చేసుకొని కర్ణాటకలో మద్యాన్ని కొనుగోలు చేసి పెద్దవంజాణి, గంగవరం, వలమనేరు, చౌడేపల్లి, సోమల, వుంగనూరు తదితర ప్రాంతాలకు అక్రమంగా తరలించేవాడని తేలిందన్నారు. ఇప్పటికే నద్దాంహుసేన్ పై ఏడు కేసులు నమోదై ఉందన్నారు. ఈ కేసును దర్యాప్తు చేస్తామని వారు పేర్కొన్నారు. కర్ణాటక మద్యాన్ని అక్రమంగా తరలించడం విక్రయించడం లాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఐ చంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున, పి.సి లు శ్రీనివానులు, గౌస్ బాషా, నురేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవస్థానంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

రూ.2 కోట్ల పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవం
- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి
- శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సంయుక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని చతుర్మాడా విధుల్లో అండర్ విద్యుత్ కేబుల్ విధానం అమల్లోకి తీసుకురావడంతో విద్యుత్ స్తంభాలను పూర్తిగా తొలగింప చేసి,వాటి స్థానంలో వీధిలైట్ల కోసం వాహన సేవలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రెండు కోట్లతో చేపట్టిన విద్యుత్ దీపాల ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సంయుక్తంగా భూమి పూజ నిర్వహించారు. చతుర్మాడా వీధుల్లో ఏర్పాటు చేసే లైటింగ్ పోల్స్ పై మోక్షం పొందిన మూగజీవుల పేర్లు తో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కైలాసగిరి ప్రదక్షిణ మార్గంలో స్వామి అమ్మవార్ల విడిది కోసం తొమ్మిది విడిది మండపాలను కోటి రూపాయలతో నిర్మాణం చేశారు. విడిది మండపాల ను ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అంజూరు తారక శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ తాము చేసిన చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు వరుసగా భూమి పూజలు ప్రారంభోత్సవాలు చేస్తున్నామని, రానున్న రోజుల్లో మరో 100 పనులకు సంబంధించి శిలాఫలకాలు ఆవిష్కరణ చేయాల్సి ఉందని ఇదే తాము చేసిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈవో ఎస్ వి నాగేశ్వరరావు, ఆలయ అధికారులు నూకరత్నం, డిఈ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు, మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు చింతామణి పాండు, శ్రీదేవి,దేవస్థానం అధికారులు ఏఈ, వేణుగోపాల్ రెడ్డి, పవన్ కుమార్, శివ కిషోర్, రాజేశ్వరి,వర్క్ ఇన్స్పెక్టర్, బాలాజీ, సూర్య ప్రసాద్, ప్రతాప్ , పట్టణ ప్రముఖులు చంద్ర శెట్టి, మ్యాగీ క్లారా, గుమ్మడి బాలకృష్ణయ్య, పూల కృష్ణమూర్తి, ఉప్పు కిష్టయ్య, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, మధు రెడ్డి, కంటా ఉదయ్ కుమార్, కొల్లూరు హరినాథ్ నాయుడు, ఆర్కాట్ శంకర్, సుర సురేష్, చర్ల జయరాం, బాబు, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరిలో 30వేలకు పైగా దొంగ ఓట్లు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బడి సుధాయాదవ్

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం, ఓటరు జాబితాలో ఎప్పుడూ లేనన్ని అవకతవకలు చోటు చేసుకున్నాయని ఇప్పటికీ 30 వేలకు పైగా దొంగ ఓట్లు నమోదయ్యాయని రాష్ట్ర ఒబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ ఆరోపించారు. శుక్రవారం తిరుపతి



జిల్లా కలెక్టర్ లక్ష్మీ శను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరిలో ఎప్పుడూ చూడని విధంగా అరాచకాలు జరగుతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తునారు. బిఎల్వోలపై అధికార పార్టీ నేతలు ఒత్తిళ్లు చేసి దొంగ ఓట్లు నమోదుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. జీరో డోర్ నెంబర్, శాశ్వతంగా వలస వెళ్లిన ఓటర్లు, డెత్ ఓట్లు తొలగించకుండా కాలయాపన చేస్తున్నారు. మొదట నుంచి దొంగ ఓట్లు పై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేస్తునే ఉన్నాము. అధికారులలో కనువిప్పు కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టాను. అయినా స్పందన లేదు. చంద్రగిరి నియోజకవర్గం పరువు రాష్ట్ర స్థాయిలో తీసేస్తున్నారు. తిరుపతి పార్లమెంటు ఎన్నికల్లో జరిగిన అవకతవకలు పై ఎందరో అధికారులు అధకార పార్టీ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి ప్రస్తుతం ఫలితం అనుభవిస్తున్నారు. అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఓటర్లు తుది జాబితా సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరామని బడి సుధాయాదవ్ చెప్పారు.

## బీజేపీని గద్దె దించకుంటే దేశానికి చీకటి రోజులు తప్పవు

- ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించకుంటే దేశానికి చీకటి రోజులు తప్పవని ఐ ఎఫ్ టి యు తిరుపతి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. శుక్రవారం దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా తిరుపతిలో భారీ ర్యాలీ, పూర్ణకుంభం సర్కిల్ వద్ద రాస్తారోకో జరిగింది. ఐఎఫ్టియు, సిఐటియు, ఏఐటియుసి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, సిపిఎం, సిపిఐ ఇతర వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పూర్ణకుంభం సర్కిల్ వరకు జరిగిన ర్యాలీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలను నిరసిస్తూ నినాదాలు చేశారు. అనంతరం పూర్ణకుంభం సర్కిల్ వద్ద ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ దేశం బిజెపి పాలనలో గడ్డు పరిస్థితులను ఎదుర్కోబోతోందని అన్నారు. కార్మికుల, కర్షకుల హక్కులను కాలరాసే చట్టాలను బలవంతంగా తీసుకువచ్చి అమలు చేయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టేలా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై యావత్ భారత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని త్వరలోనే ఆ పార్టీని గద్దె దించడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేసేలా రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం, టిడిపి, జనసేన పార్టీలు వ్యవహరిస్తున్న తీరు దారుణమన్నారు. ఢిల్లీలో రైతుల ముట్టడి ప్రారంభమైందని ఇది కేంద్రం మెడలు వంచేదాకా కొనసాగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో వారి పోరాటానికి మద్దతుగా దేశవ్యాప్తంగా అన్ని రైతు, కార్మిక రైతు సంఘాలతో కలిసి చేపట్టిన భారత్ బంద్ విజయవంతం అవుతుందన్నారు. భవిష్యత్తులో బిజెపి కనుమరుగవుతుందని తెలిపారు. పోరాట స్ఫూర్తి కనబరిచిన రైతులు, కార్మికులు, పేద



ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నాయకులు కుడు విజయ్ కుమార్, జె. గంగాదేవి, రాజగోపాల్, పిడిఎస్యు నాయకులు మహేష్ కుమార్, ధన శేఖర్ అలాగే వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వీఆర్‌ఏల సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడుగా రొంపిచెర్ల మండలానికి చెందిన వై.లక్ష్మణను రాష్ట్ర అధ్యక్షుడు టి. అంజి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు టి. అంజి ఆధ్వర్యంలో చిత్తూరు జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు చేశారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా వై.లక్ష్మణ, జిల్లా ఉపాధ్యక్షులుగా రొంపిచెర్ల వీఆర్‌ఏ ఎస్.ఇర్ఫాన్ అలీ, జిల్లా కార్యదర్శిగా పులిచెర్లకు చెందిన అబ్జల్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పెనుమూరు కు చెందిన వినాయకుడు ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వై. లక్ష్మణ మాట్లాడుతూ వీఆర్‌ఏల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా ప్రయత్నం చేస్తానని అన్నారు. అలాగే ఈ నెల 19 న వీఆర్‌ఏ ల సమస్యల పరిష్కారానికి విజయవాడలో జరిగే దీక్ష ను వీఆర్‌ఏ లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరిన కరకంబాడి వాసులు



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** శుక్రవారం మండలంలోని కరకంబాడి గ్రామ పంచాయతీ పరిదిలో జరిగిన టీడీపి కార్యక్రమంలో స్థానిక క్లస్టర్ ఇంచార్జి బుజ్జి నాయుడు అధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా సుమారు 670 మంది వైసీపీ, వామపక్ష పార్టీల నుంచి టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుధీర్ రెడ్డి పలువురికి టీడీపీ కండువా కప్పి సాధరంగ ఆహ్వానించారు. పార్టీలో చేరిన పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న కబ్జాలు, అరాచకాలు భరించలేక, విసిగిపోయి ఈ నియోజకవర్గంలో సురక్ష పాలన రావాలంటే బొజ్జల గోపాల్ పాలన వంటి పాలన రావాలంటే ఒక్క సుధీర్ రెడ్డి కే సాధ్యమని టీడీపీలో చేరామన్నారు. అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతి పై వచ్చినటువంటి సినిమాని కూడా నిషేధించే దీని స్థితిలో వచ్చిందని ఈ ప్రభుత్వం అమరావతి రైతులు రాజధాని కోసం ఇచ్చిన భూములు విషయంలో వాళ్ల పడుతున్న బాధలు కష్టాలను సంబంధించి వచ్చిన సినిమాని జగన్మోహన్ రెడ్డి చేసినటువంటి రాజధాని ద్రోహం సంబంధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ తెలుస్తుందని భయపడి ఈ స్థితికి చేరుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మునస్వామి నాయడు, సుబ్రమణ్య రెడ్డి, చిన్నారెడ్డి, డీపీ పుష్పనాదన్, మునయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్తుకు చేరిన గ్రామ వలంటీర్ల సేవా పురస్కారాల సమాగ్రి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** గ్రామ వలంటీర్లకు త్వరలో జరగనున్న పురస్కారాల ప్రధానం నేపథ్యంలో ఇందుకు సంబంధించిన మెడల్స్, బ్యాడ్జీలు, ప్రశంసా పత్రాలు, సాలువ తదితర సమాగ్రి జిల్లా నుంచి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకుంది. సేవా పురస్కారాల్లో భాగంగా మండలంలో ఐదుగురికి సేవ రత్న, మిగిలిన 271 మంది గ్రామ వలంటీర్లకు సేవా మిత్ర పురస్కారాలను ప్రజా ప్రతినిధులు, అధికారుల చేతుల మీదగా త్వరలో అందించనున్నారు. ఈ క్రమంలో మండల పరిషత్తుకు చేరుకున్న సాలువాలు, బ్యాడ్జి, మెడల్స్, ప్రశంస పత్రాలను స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ శివయ్య, జూనియర్ అసిస్టెంట్ అయ్యప్ప తదితరులు పరిశీలించారు. మండల కేంద్రంలో ఫిబ్రవరి 20వ తేదీన గ్రామ వలంటీర్ల సేవా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తారని సమాచారం.

## సమాజ సేవను తత్వాన్ని పెంచుకోవాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, రెవెన్యూ, మేజర్ న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 9, 18, 20, 21 సంయుక్తంగా ఎన్ఎస్ఎస్ ఓరియంటేషన్ ప్రోగ్రాంను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ విద్యావతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విచ్చేసి మాట్లాడుతూ నూతనంగా చేరిన వలంటీర్లు సామాజిక సమాజ సేవా తత్వాన్ని పెంపొందించుకొని కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ నినాదం నాట్ ఫర్ మీ బట్‌యు గురించి తెలిపారు. ఎన్ఎస్ఎస్‌లో నిర్వహించే సాధారణ కార్యక్రమాలు ప్రత్యేక శిబిరం గురించి వలంటీర్లకు వివరించారు. ప్రొఫెసర్ సువర్ణ లత దేవి మాట్లాడుతూ వాలంటీర్లు సేవా దృక్పథం అలవరుచుకోవాలని, సామాజిక సేవలో చురు గ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కమ్యూనిటీకి ఎడ్యుకేషన్, ఆరోగ్య, పరిశుభ్రత, వాతావరణ కాలుష్య నివారణ క్యాన్సర్, డయాబెటిస్ ఇతర ఆరోగ్య సమస్యల పైన గ్రామ ప్రజలకి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రొఫెసర్ బి కిషోరి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యూనిట్ 9 వలంటీర్లకు ఎలాంటి కార్యక్రమాలు చేయాలో వివరిస్తూ వాలంటీర్లతో ఎన్ఎస్ఎస్ ప్రతిజ్ఞని చేయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డాక్టర్ పద్మ, డాక్టర్ రుక్మిణి, డాక్టర్ హైమావతి, వలంటీర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలులో వలంటీర్ల పాత్ర కీలకం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల పాత్ర కీలకం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామి అన్నారు. కార్వేటినగరం ఎంపీడీ వో కార్యాలయంలో వలంటీర్ల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ లతా బాలాజీ అధ్యక్షతన జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గతంలో గడప గడప కార్యక్రమంలో నిర్వహించినప్పుడు ప్రజల్లో విశేష స్పందన వచ్చిందని తెలిపారు. వలంటీర్లు తమ విధులను బాధ్యతాయుతంగా పనిచేశారని వారి సేవలు మరువలేమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన సేవలు మరువలేవన్నారు. మండలంలో 237 మంది వాలంటీర్లు పనిచేస్తున్నారని, 2 సేవా మిత్రాలు, 5 సేవ వజ్రా అవార్డు సాధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ శేఖర్ రాజు, మండల సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారి త్రిశూల్ త్రిశూల్, ఎంపీడీవో శ్రీధర్ నాయుడు, తహశీల్దార్ పుష్ప కుమారి వలంటీర్లు పంచాయతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది.

## కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చారాల సమీపాన దొనబండ పైన వెలసి ఉన్న అన్నపూర్ణాంబ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకల లో భాగంగా గురువారం రాత్రి స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం 8 గంటలకు స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చన, మహా మంగళ హారతి, మద్యాహ్నం 3 గంటలకు ఉట్లోత్సవం జరిగింది. ఉట్లు కొట్టడానికి నువ్వా,నేనా అని పోటీపడి ఉట్లు కొట్టినారు. అనంతరం పాకమాను ఎక్కారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు అన్నదాన జరిగింది. రాత్రి 9 గంటల పైన స్వామివారి రథోత్సవ ఊరేగింపు అంగరంగ వైభవంగా, భాజా భజంత్రి లతో స్వామివారు వృషభ వాహనం పై ఊరేగుతాడని, శనివారం 17-02-2024 ఉదయం 9 గంటలకు దోపోత్సవం ఉంటుందని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి చారాల గ్రామానికి చెందిన వారు ఎక్కడ ఉన్ననూ ఖచ్చితంగా ఈ రథసప్తమి వేడుకలకు విచ్చేసి తమ మొక్కులు తీర్చుకొనుట ఆనాటి నుండి ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాలు జరిగే మూడు రోజులు గ్రామం అంతా బంధు వులతో కళకళలాడుతుంది. ఈ ఉట్లోత్స వాన్ని తిలకించడానికి ఆంధ్ర నుండే కాకుండా అటు కర్ణాటక,ఇటు తమిళనాడు నుండి భక్తులు తరలివచ్చారు. కాగా రథసప్తమి సందర్భంగా వచ్చిన భక్తులకు గ్రామానికి చెందిన కరికల మల్లికార్జున జ్ఞాపకార్థం వారి పిల్లలు ఉదయ్ శంకర్, ముద్దప్ప, శివ, రాజేంద్ర, రవి, సుబ్రమణ్యం, తేజ, మణికంఠలు కలసి సుమారు 2000 మందికి అన్నదానం చేశారు.

## సెల్ఫోన్ వాడకంతో పలు అనర్థాలు

### - ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లీలావతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** సమాజములో సెల్ ఫోన్ వాడకం ఎక్కువైందని, వయస్సు తో పని లేకుండా సెల్ఫోన్ వాడుతున్నారని పద్మావతమ్మ నర్సింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి లీలావతి తెలిపారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామ పంచాయతి పరిధిలో శ్రీ పద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ ఐదవ రోజు శుక్రవారం గ్రామం లోని జెడ్.పి. హైస్కూల్ నందు స్కూల్ పిల్లలకు మొబైల్ ఫోన్ వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ



రోజుల్లో మొబైల్ ఫోన్ వాడకం చాలా బాగా పెరిగింది. స్మార్ట్ ఫోన్ వాడే వారు గుర్తుపెట్టుకోవాల్సిన కొన్ని విషయాలు వారు తెలియజేశారు. దీనిని వాడుతున్న వారు రోజు రోజుకి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. చాలామంది మానసిక ప్రశాంతతను కోల్పోతున్నారు. నిద్రలేమి తో భాద పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో అనవసరమైన విషయాలలో కూడా ఇరుక్కుంటున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి అయితే ప్రతి ఒక్క వ్యక్తి తప్పకుండ గుర్తుపెట్టుకోవాల్సిన కొన్ని విషయాలు. స్మార్ట్ ఫోన్ అనేది నిత్యావసర వస్తువుగా మారిపోయింది. ప్రతి చిన్న విషయానికి పక్కన ఉండాల్సిందే టైం చూసే దగ్గర నుంచి మొదలుపెడితే గేమ్స్, సినిమాలు చూసే వరకు ప్రతి దానికి కూడా ఈ రోజున అలవాటు పడిపోయాం.ఒక్క ముక్కలో చెప్పాలంటే మనుషులు బానిసలుగా మారిపోతున్నారు. అది వారికి తెలియకుండానే జరుగుతుంది, ఎవరైనా ఒక వ్యక్తి కి తన ఫోన్ ఒక 10 నిమిషాలు కనిపించకపోతే ఎక్కడో పెట్టి మరిచిపోతే ఇంట్లో పెద్ద యుద్ధమే జరుగుతుంది. స్మార్ట్ ఫోన్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతకుమించి నష్టాలు కూడా ఉన్నాయి. ప్రకృతిని నాశనం చేయడం సమాజంలో విషబీజాలు సృష్టించడం దీనితో క్షణాల్లో చేసే యొచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ .ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. ఆర్. లీలావతి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. బి. మునిరేఖా, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## 18న క్షత్రియుల ఆత్మీయ సమావేశం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలోని క్షత్రియుల ఆత్మీయ సమావేశం ఈనెల 18న పుంగనూరులో నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు భక్తవత్సల రాజు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. నియోజకవర్గంతో పాటు రామసముద్రం, పెద్దపంజాణి మండలాలకు చెందిన క్షత్రియ కుటుంబ సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని క్షత్రియుల ఐక్యమత్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రాజు, లక్ష్మణ్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు తదితరులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం రథ సప్తమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఇన్స్పెక్టర్ మునీంద్ర బాబు ఆధ్వర్యంలో భక్తులకు దర్శన ఏర్పాటుచేసి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## బోయకొండ గంగమ్మ దేవస్థానంలో అన్నదానం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** భక్తుల కల్పవల్లి బోయకొండ పై వెలసిన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు నాగరాజరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ నాగరాజ రెడ్డి కమిటీ సభ్యులు స్వయంగా భక్తులకు అన్నప్రసాదాలు భక్తులకు అందజేసి ఆలయంలో భక్తుల సౌకర్యాలు మౌలిక వసతుల ఏర్పాట్లు గూర్చి భక్తులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. అనతి కాలంలోనే మంత్రి డా. పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిల సలహా సూచనలు, సహకారంతో బోయకొండ నేడు బంగారు కొండగా కనపడుతున్నదని కర్ణాటక కోలార్‌కు చెందిన భక్తులు ఛైర్మన్‌కు తెలిపారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఆలయానికి వచ్చే భక్తులకు, దేవస్థాన సిబ్బందికి చలివెంద్రాలు ఏర్పాటు చేయవలసిం దిగా, మరి కొన్ని సూచనలు ఛైర్మన్ ఈఓకి తెలిపారు. అనంతరం అమ్మవారి రాహుకాల అభిషేక పూజలో పాల్గొన్న ఉభయదారులకు ఛైర్మన్ నాగరాజు



రెడ్డి అభిషేక ప్రసాదము ఇచ్చి ఆలయ మర్యాద లతో వారిని సత్కరించా రు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ ఆ వుల అమరేంద్ర, వైకాపా సచివాలయ మండల క న్వీనర్ రాజశేఖర్ రెడ్డి, ఈఓ చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ సంక్షేమమే ధ్యేయం...

# ప్రగతి బాటలో పల్లెలు

- పలమనేరు ఎమ్మెల్యే ఎన్. వెంకటే గౌడ

ఘనంగా గ్రామ సచివాలయం... ఆర్.బి.కేను ప్రారంభం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని తోటకనమా గ్రామ పంచాయితీలో నూతన గ్రామ సచివాలయంను పలమనేరు శా సనసభ్యులు యన్.వెంకటే గౌడ ప్రారంభించారు. ఈ గ్రామ సచివాల యం రూ.40 లక్షల నిధులతో నిర్మించారు. అదేవిధంగా రూ.21.98 లక్షల ఖర్చుతో నిర్మించిన రైతు కేంద్రం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆనాడు చెప్పిన మాట ప్రకారం తన తండ్రి ఆశయాలను దృష్టిలో ఉంచుకొని వారి కంటే రెండు అడుగులు ముందుకేసి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారు. కులం మతం వర్గం పార్టీ అన్న బేధం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తూ గ్రామ సచివాలయ వ్యవస్థలు వాలంటీర్ వ్యవస్థల ద్వారా లబ్ధిదారుని ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలను అందజేస్తున్నారు. వీటన్నిటిని చూసి ఓర్వలేని కొందరు దుష్టులు జగన్ మోహన్ రెడ్డి పై బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారని, ఒక అబద్ధాన్ని పదే పదే చెబుతూ నిజం చేయాలని చూస్తున్నారు. అధికారం అడ్డం పెట్టుకొని గతంలో ప్రజల సొమ్మును ఇష్టం వచ్చినట్టు దోచుకుతిన్నారు. మరి ఈనాడు ఏ గ్రామానికి వెళ్లిన వై.యస్ మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందని, వీటన్నిటినీ ప్రజలు గమనించి,అభివృద్ధికే పట్టం కట్టాలి ఎన్నికల్లో ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో తోటకం గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యమ్మ, వి.కోట మండల యం.పి.పి యువరాజు, మండల కన్వీనర్ బాలగురునాథ్, యం.పి.టి.సి అరుణాచలం హరి, యన్.వి.జి టీం సభ్యులు, వి.కోట మండల సచివాలయ కన్వీనర్ కిషోర్ గౌడ,తోట కనుమ గ్రామపంచాయతీ నాయకులు కార్యకర్తలు అభిమానులు,వి.కోట మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయలును స్మరించుకోవాలి

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** విజయనగర సామ్రాజ్య అధిపతి శ్రీకృష్ణదేవరాయలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం, కాప్ రాక్స్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం రాయలవారి 553వ జయంతి వేడుకలను భీమ గాని పల్లి వద్ద గల శ్రీకృష్ణదేవరాయ సర్కిల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాయలవారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు నాన బాల గణేష్, పూల త్యాగరాజు, డాక్టర్ ప్రభాకర్, ముత్యాలు, కుమార్, మనోహర్, నానబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీకృష్ణదేవరాయలు విగ్రహం ఆవిష్కరణ... ఘన నివాళులు

- సింగంశెట్టి సుబ్బరామయ్య, ఊకా విజయ్ కుమార్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి లీలామహల్ సర్కిల్ నందు విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయల విగ్రహం తిరుపతి శ్రీనివాస్ సేతు ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా రాయలవారి విగ్రహాన్ని తాత్కాలికంగా తీసి మళ్లీ యధా స్థానంలో రాయలవారి విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది శ్రీకృష్ణదేవరాయలవారి విగ్రహానికి తిరుపతిలోని బలిజ సంఘం నాయకులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొని రాయల్ వారి విగ్రహానికి అభిషేకాలు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు ఊక విజయ్ కుమార్, కాపునాడు జిల్లా అధ్యక్షులు సరిత నాగరాజు, సోమల సురేష్, గుట్ట నాగరాజు రాయల్, ఎల్ఐసి సురేష్, వెంకట్ రాయల్ తిరుపతిలోని కాపు నాయకులు పాల్గొన్నారు.



# సీతమ్మ ఆస్తులపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

- సీతమ్మ ఆశయాలను కొనసాగిస్తాం
- శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పంగులూరి సీతమ్మ ఆస్తులపై గత కొన్ని దశాబ్దాలుగా నడుస్తున్న కేసులో సీతమ్మ ఆస్తులు అన్నీ తిరుపతిలోని పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య దర్మసత్రంకు సంబంధించినవేనని, సర్వోన్నత న్యాస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ పాలక మండలి చైర్మన్ పామిడి సత్యనారాయణశెట్టి, కార్యదర్శి ఉండుకుర్తి నరసింహులు తెలిపారు. ఈమేరకు శుక్రవారం కొత్త వీధిలోని శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయం, దర్మపత్రంకు అనుబంధంగా తన ఆస్తులను అప్పగిస్తూ పంగులూరి సీతమ్మ 1926లో వీలునామా రాసిందని తెలిపారు. అయితే వారి సీతమ్మ ఆస్తులపై వారి వంశీయులు ఆ ఆస్తులు తమకే చెందుతాయని 1948లో కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి కింది స్థాయి న్యాయ స్థానం నుంచి ఈ కేసు నడుస్తూ 2018లో సుప్రీం కోర్టుకు చేరిందన్నారు. అత్యున్నత న్యాయస్థానం సమగ్రం పరిశీలనతో దారిత్రాత్మక తీర్పును అందించి సదరు ఆస్తులన్నీ ఆర్యవైశ్య ధర్మసత్రానివేనని గురువారం అత్యున్నత న్యాయస్థానం వెల్లడించిందన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్యవైశ్యుల సాధించిన విషయంగా భావిస్తున్నామని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంగులూరు సీతమ్మకు సంబంధించిన ఆర్యవైద్య ధర్మసత్రం, శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ పాటు అనుబంధంగా ఎంఆర్ పల్లి సర్కిల్ సమీపంలో నున్న 42 ఎకరాల భూమి ఉందన్నారు. ఇందులో కొందరు పేదల ఇళ్ల నిర్మించుకున్నారని, మరింత కొంత ప్రజా ప్రయోజనాల నిమిత్తం 3 ఎకరాలలో రోడ్డు నిర్మాణం జరిగించన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో న్యాయబద్ధంగా ఆస్తులను ఆర్యవైశ్య దర్మసత్రంకు అనుసంధానమైన శ్రీకన్యకాపరమేశ్వరి పాలక మండలి పరిరక్షించడంతో పలు విషయాలపై చర్చించి ప్రణాళికలతో పంగులూరు సీతమ్మ ఆశయాల మేరకు కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకు సాగుతాయని తెలిపారు. కోర్టు తీర్పుతో చారిత్రాత్మక విషయానికి సహకరించిన ఆర్యవైశ్య పెద్దలందరికీ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు. ఈ సమావేశంలో శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ పాలక మండలి ప్రతినిధులు మహేష్, వెంకటేష్ గుప్తా, శ్రీధర్, సుబ్బారావు, సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి స్వర్ణముఖి నదిపై ఆనకట్టకు శంకుస్థాపన

- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖినదిపై చేపట్టే ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి నేడు శ్రీకాళహస్తి ఇరిగేషన్ కార్యాలయం వద్ద శిలాఫలకాన్ని శ్రీకాళహస్తి శాసనసభ్యులు రెడ్డి శంకుస్థాపన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళ హస్తి పట్టణం స్వర్ణముఖినదిపై 53.62 కోట్ల రూపాయల వ్యయంతో, చేపట్టే ఆనకట్ట నిర్మాణానికి సంబంధించి నేడు శిలాఫలకాన్ని, శంకు స్థాపన కార్యక్రమాన్ని నిర్వహించామని, త్వరలోనే ఈ కట్టడం అత్యంత వైభవంగా నిర్మితమవుతుందని, ఈ కట్టడం నిర్మాణం పూర్తి అయితే, చెంబేడు కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాలు, నెల్లూరు జిల్లాలోని పెళ్లకూరు మండల పరిధిలోని 10,200 ఎకరాలకు అదనంగా సాగునీటిని అందించే అవకాశం కలుగుతుందని, తద్వారా రైతన్నలు ప్రజలకు ఎక్కడ నీటి కష్టం లేకుండా ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, జడ్పిటిసి సంధ్యారాణి,వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, గోరా,శరవణ ,కంట ఉదయ్ కుమార్, కోవి చంద్రయ్య నాయుడు, శ్రీవారి సురేష్, లతమ్మ, సునీత సింగ్, శివకుమార్ యాదవ్, కందటి ఈశ్వర్ రెడ్డి, గుడ్లూరు వెంకట రామానాయుడు, నందా, భాస్కర్,దాము యాదవ్, పసల కృష్ణయ్య, విజయ్ కుమార్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధర్మంపై ధర్మమే గెలుస్తుంది

- రాబోవు ఎన్నికల్లో గుణపాఠం చెబుతాం
- టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఆలస్యం అవ్వొచ్చు కానీ, అధర్మం పై ఎప్పుడు ధర్మమే గెలుస్తుందని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని", "బాబు ఘూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం తిరుపతి రూరల్ మండలం, సాయినగర్ పంచాయితీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. పులివర్తి నాని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మినీ మేనిఫెస్టో లోని అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అరాచక పాలన గురించి ప్రజలకు తెలియజేశారు. ప్రజాసేవ చేయటం కోసం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకునే ఎమ్మెల్యే చేసేది మాత్రం వ్యాపారమని పులివర్తి నాని ఆరోపించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తామని గత రెండు సార్లు గెలుపొందిన ఆయన ఈసారి బంగోలుకు మకాం మార్చాడని అన్నారు. దాదాపు 10 ఏళ్లలో చెప్పుకోదగిన ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదన్నారు. 4 పదవులు అడ్డం పెట్టుకొని 5వేల కోట్లు ప్రజాధనాన్ని, ప్రకృతి సంపదను దోచేశారని తీవ్ర స్థాయిలో విమర్శించారు. తనను నమ్ముకున్న క్యాడర్ ను కూడా పక్కన పెట్టేశాడని వెల్లడించారు. పార్టీలో సెకెండ్ లీడర్ లేకుండా అన్ని తానై ఏక చక్రాధిపత్యం సాగిస్తూ.. రాచరిక పాలనను గుర్తు చేస్తున్నాడని చెప్పారు. ఆయన పాలనలో 9 ఏళ్లుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఈసారి ఎన్నికల్లో ఖచ్చితంగా ఎమ్మెల్యే కు బుద్ధి చెబుతారని పులివర్తి నాని పేర్కొన్నారు. ఒక్క అవకాశం ఇస్తే రాష్ట్ర స్థాయిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తారని చెప్పారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని పులివర్తి నాని కోరారు. రాజధాని ఫైల్స్ చిత్రం ఆలోచింప చేస్తుంది.. రాజధాని ఫైల్స్ చిత్రం ప్రజలను ఆలోచింప చేస్తుందని పులివర్తి నాని అన్నారు. సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో పటాపంచలైయ్యాయని పేర్కొన్నారు.రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో చిత్రం కథ చెపుతుంది. ప్రభుత్వం టెర్రిరిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్ భయపడ్డాడని పులివర్తి నాని అన్నారు.



## భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త డాక్టర్ హరిప్రసాద్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ...వికృతమాలలో వెలసిన శ్రీసంతాన సంపద వెంకటేశ్వర స్వామి ఆలయంలో రధసప్తమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేకువ జామునే సుప్రభాత సేవతో స్వామిని మేల్కొలిపిన అర్చక స్వాములు కైంకర్యాలను పూర్తి చేసి... సూర్య భగవానుడి రాక కోసం వెంకటేశ్వర స్వామి ఉత్సవర్లను సూర్యప్రభ వాహనంపై వెంచేపు చేశారు. సూర్య భగవానుడి లేలేత కిరణాలు శ్రీస్వామి వారి పాదాలను స్పృశించే సమయంలో భక్తులు భక్త పారవశ్యంతో మునిగిపోయారు. అనంతరం స్వామివారికి సూర్య ప్రభ వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. రధసప్తమి సందర్భంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రధసప్తమి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. సూర్యప్రభ వాహనంపై చిద్విలాసమూర్తిలా స్వామి వారు భక్తులను అనుగ్రహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేంకటేశ్వర ప్రసాద్, శివ ప్రసాద్మునికృష్ణియ్యా, హేమక్షియుగంధర్, మురళి, ముని కృష్ణయ్య, హేమాక్షి, శివా రెడ్డి, జనార్ధన్ నాగయ్య,పవన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ గా సుధాకర్ రెడ్డి



**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్.** చిత్తూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ గా శుక్రవారం ఎస్. బి. ఆఫీస్ నందు పదవీ భాధ్యతలు చేపట్టారు. ఆళ్లగడ్డ డి.ఎస్పీ గా విధులు నిర్వహి స్తూ సాధారణ ఎన్నికల బదిలిలో భాగంగా చిత్తూరు జిల్లా స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ గా బదిలీ పై వచ్చారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసారు.

# ఏపీని రాజధాని లేని రాష్ట్రంగా మార్చిన జగన్

### రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు...వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు : మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ..రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోందిఅని, వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు పెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా సీఎం జగన్మోహన్ రెడ్డి మార్చేసారని మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విమర్శించారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ సాక్షిగా 35 ఎకరాల రాజధానికి కావాలని అంగీకరించి అధికారంలోకి వచ్చిన తర్వాత వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు అంటూ చిలక పలుకులు పలుకుతున్నారని వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి అమరావతి రాజధానిగా ఉండాలని ప్రతిపాదించారన్నారు. కానీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానులు కావాలని, ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ రాజధానిగా కొనసాగాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. నాడు చంద్రబాబు హయాంలో ప్రజా భాగస్వాముతో ఏర్పడిన ప్రజా రాజధాని అమరావతిని విధ్వంసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు ప్రజాపాలన అంటే జగన్మోహన్ రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. నేడు కొత్తగా లోటస్ పాండ్ కు తిరిగి వెళ్లేందుకు హైదరాబాదు రాజధానిగా కొనసాగాలని అంటున్నారని, ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడా లేని విచిత్ర పాలన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు. దేశంలో ముఖ్యమంత్రి హోదాలో పదాలు కట్టుకుని తిరిగే వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒకరేనని అభిప్రాయపడ్డారు. ఏపీలో ప్రజల వ్యధలను రాజధాని ఫైల్స్ సినిమాలో చూపించారు. ఏ సినిమాని అడ్డుకొని పోలీసులు రాజధాని ఫైల్స్ చిత్రాన్ని స్వయంగా పోలీసుల అడ్డుపడడం విడ్డూరంగా ఉందన్నారు. విధ్వంస పాలనను ముఖ్యమంత్రి గుర్తించే ప్రజలు పంపిస్తే ఇంటికి పోతానని చెప్పడం అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు. తిరుపతిలో పోలీసులు తమ స్థాయిని తప్పించుకునేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి బయపడడం ఇదే తొలిసారిఅన్నారు. రైతుల బతుకు చిత్రంపై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందిఅని మండిపడ్డారు. సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటిఅని ప్రశ్నించారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లిందన్నారు. 34 వేల మంది రైతుల త్యాగాలకు వాస్తరూపంగా ఈ చిత్రం నిలిచిందన్నారు. రాజధాని ఫైల్స్ వేల మంది రైతుల త్యాగాలను బూడిదలో పోసిన పన్నీరును చేశాడు ఈ సైకో సీఎం. అమరావతి రైతుల ఉసురు పోసుకున్నాడు జగన్ రెడ్డి రాష్ట్రం కోసం, ప్రజల కోసం తీసిన సినిమాను రాష్ట్ర సిఎం అడ్డుకోవడం దారుణంఅన్నారు. ఈ కార్యక్రమానికి నగర పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి చినబాబు, మహేష్ యాదవ్, కార్పొరేటర్ ఆర్ సి మని కృష్ణ, రాష్ట్ర నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, ఊకా విజయకుమార్, బ్యాంకు శాంతమ్మ, మునిశేఖర్ రాయల్, సుబ్రహ్మణ్యం, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బృందమ్మ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం - బొజ్జల రిషితా రెడ్డి



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం బృందమ్మ కాలనీలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం బృందమ్మ కాలనీ వాసులు వారికి తాగునీటి సమస్యను బొజ్జల రిషితా రెడ్డితో వివరించగా బొజ్జల రిషితా రెడ్డి వెంటనే స్పందించి బొజ్జల సుధీర్ రెడ్డికి తెలియజేయగా వారు శుక్రవారం బృందమ్మ కాలనీ నందు వారి సొంత నిధులతో బోరు వేయించి వారు త్రాగు నీటి సమస్యను పరిష్కరించారు, బృందంమ్మ కాలనీ వాసులందరూ బొజ్జల సుధీర్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు, ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు . విజయ్ కుమార్ , పార్లమెంట్ కోశాధికారి కంటా రమేష్ , సెల్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గదిపాకుల గోపీనాథ్, వార్డు అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత 'మత్తు' వీడాలి,



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** యువత మత్తు వ్యసనాల నుంచి బయటపడి ఉత్తమ సమాజ నిర్మాణం కోసం బాటలు వేయాలని జమఅతే ఇస్లామీ హింద్ తిరుపతి నగర అధ్యక్షుడు అమీర్ బాషా పిలుపునిచ్చారు. స్థానిక బహదూర్ పేట మస్జిద్ మహమ్మదీయలో జమ అతే ఇస్లామీ హింద్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మత్తు పదార్థాల నిర్మూలనపై కరపత్రాలు, గోడ పత్రికలను ఆవిష్కరించారు. అమీర్ బాషా మాట్లాడుతూ నేటితరం యువత మత్తు పదార్థాల బారినపడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని వాపోయారు. వాటి నుంచి బయటపడితేనే యువతకు, సమాజానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పిలుపునిచ్చారు. జమ అతే ఇస్లామీ హింద్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీ నుంచి 18 18వ తేదీ వరకు మత్తు పదార్థాల నిర్మూలన పై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షేక్ మహమ్మద్, దావూద్,ముజమ్మల్,గౌస్మోదీన్,ఇంతియాజ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## మన తిరుపతి మన మైదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ... మన తిరుపతి మన మైదానం నినాదంతో ఎస్ వి హై స్కూల్ మైదానని కాపాడుకోవాలని పూర్వ విద్యార్థుల సంఘం నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ప్రకాశం రోడ్డు లోని అంబేద్కర్ భవన్లో ఎస్వీ హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిలోని మేధావులు ప్రజాసంఘాలు నాయకులు క్రీడా మైదానంలో కట్టడాలను టీటీడీ వెంటనే నిలిపివేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడా మైదానాలు చాల ముఖ్యమని పిల్లలకు చదువులే కాకుండా ఆటల లో ప్రావిణ్యం కొరకు మైదానాలు దోహదపడుతున్నదని తెలిపారు. త్వరలో క్రీడా మైదానంలో కట్టడాల నిలిపివేతపై ర్యాలీ ని చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఎస్ వి హై స్కూల్ పూర్వ విద్యార్థులు భారీగా హాజరై ర్యాలీ చేపట్టి టీటీడీ ఈవో కు వినతి అందజేయనున్నట్లు తీర్మానించారు. పూర్వవిద్యార్థులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఖాసీం, గుండ్లూరు వెంకటరమణ, దేవరాజులు, చిరంజీవి, మునికృష్ణమ నాయుడు, సోమయ్య, ముబారక్ పాల్గొన్నారు.

# మైనార్టీల అభివృద్ధి చంద్రబాబుతోనె సాధ్యం..



**శాంతిపురం మేజర్ న్యూస్.** శాంతిపురం మండలం... ఎం కె పురం....16/2/24... స్థానిక ఎమ్మెల్సీ భరత్ గారికి మైనార్టీలు ఇప్పుడు గుర్తుకు వచ్చారా అని కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం నాడు శాంతిపురం మండలం ఎంకె పురం గ్రామం నందు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో ఇంటింటా తిరిగి ఆయన ప్రచారం నిర్వహించారు ప్రతి ఇంట్లో కూడా ఎం కె పురం లో రోడ్లు అయితే నేమి మసీదు కబ్రిస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణము చంద్రబాబు నాయుడు గారి వల్లే జరిగిందని ఎంకె పురం గ్రామస్తులు చెప్తున్నారు అని తెలిపారు వైసీపీ నాయకులు ఎవరు కూడా ఒక పైసా సహాయం కూడా చేయలేదన్నారు వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు జగన్ రెడ్డి పరిపాలనలో ముస్లింలు పూర్తిగా మోసపోయారని ఇక ఒక్క ఛాన్స్ అనే విషయంతో తప్పు చేశామని ఇక ఆయనను నమ్మము అని రాష్ట్రమంతటా డంకా మోగించి ముస్లింలు చెబుతున్నారని తెలిపారు ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్సీ భరత్ తెలుసుకోవాలని హితవు పలికారు

ముస్లింలపై దాడులు హత్యలు జరిగాయి అంటే కేవలం జగన్ రెడ్డి పరిపాలనలో తప్ప చంద్రబాబు గారి పరిపాలనలో లేదన్నారు చంద్రబాబు గారి పరిపాలనలో ముస్లింలు హాయిగా ఉన్నారని చెప్పారు ముస్లింలపై ఎక్కడ అక్రమ కేసులు పెట్టిన దాఖలాలు లేవని తెలిపారు జగన్ రెడ్డి పరిపాలనలో 2016 ముస్లింలపై అక్ర మ కేసులు 56 మంది ని హత్య చేశారని తెలిపారు ముస్లింల ఆస్తులు లాక్కొని మండల రెవెన్యూ కారా్యలయాల్లో వైసిపి నాయకులు తమ చేతివాటంతో అక్రమంగా ఆన్లైన్ లు పాస్ బుక్కులు మార్చుకొని డీకేటి భూములకు ఎన్వోసీలు తెచ్చుకొని కోట్ల రూపాయలు ఖజానా నింపుకుంటున్నారని తెలిపారు వచ్చే ఎన్నికల్లో ముస్లింలందరూ ఏకమై ఈ మోసగారి పరిపాలనకు చమర గీతం పాడు తారని చెప్పారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యు లు సర్దార్ షాది ఖానా కమిటీ మాజీ అధ్యక్షులు అన్సర్ బూత్ అధ్యక్షులు ముజీబ్ ఎం.కె పురం గ్రామ అధ్యక్షులు హైదర్ అబ్బాస్ షేక్ బాషా సల్మాన్ షబ్బీర్ బుడుగురు కలీం లతీఫ్ తది తరులు పాల్గొన్నారు

# తిరుమలలో వైభవంగా రథసప్తమి వేడుకలు















## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో రథసప్తమి వేడుకలు

**- సూర్య భగవానుడుకి ప్రత్యేక**

**- ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూర్ తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం రుద్ర పాదాల దగ్గర గల శ్రీ ఛాయా ఉషాదేవి సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి రథ సప్తమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో నాగేశ్వరావు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహించారు అనంతరం. స్వామివారికి పాలు పెరుగు పంచామృతం, తేనె, నెయ్యి, సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకము నిర్మించారు అనంతరం స్వామివారికి ధూప దీప నైవేద్యం సమర్పించి స్వామివారికి విశిష్ట అలంకారంనీ నిర్వహించారు. అనంతరం అలంకార మండపం నుండి శ్రీ స్వామివారు సూర్యప్రభ వాహనంపై, శ్రీ అమ్మవారు చప్పరం వాహనముపై నాలుగు మాడ వీధుల్లో గ్రామోత్సవం వెళ్లి భక్తులకు దర్శనం ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్,దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మి, దేవస్థాన అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, ఏ ఈ ఓ ధనపాల్, సూపర్డెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, వేద పండితులు అర్ధగిరి, పరిచారకులు గోవింద శర్మ మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చల్లపాలెం గ్రామంలో నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం

**- శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం సల్లపాలెం గ్రామంలో సచివాలయ భవనం శ్రీకాళహస్తి శాసనసభ్యులు, తిరుపతి పార్లమెంటు సభ్యులు ఎం గురుమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి, గ్రామస్తులు ఎమ్మెల్యే కి ఎంపీకి పూలవర్షంతో ఘన స్వాగతం పలికిన అనంతరం రిబ్బన్ కట్ చేసి నూతన భవనములను ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మునిరాజా, మురళి బాబు, రజనీకాంత్ రెడ్డి, పద్మనాభం, కేశవులు ,ప్రసాద్, సురేష్, ప్రబోధ్, మహేష్ ,చెంచయ్య, మురళి, మధు, సునీత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో జగన్ ఒక నియంత

## రాజధాని ఫైల్స్ విషయంలో జగన్ కుట్రలు

# కోర్టు తీర్పుతో బద్దలు

-రైతుల పక్షాన న్యాయస్థానం

**- టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని, ఈ విషయం రాజధాని ఫైల్స్ చిత్రం విషయంలో జగన్ కుట్రలు న్యాయస్థానం తెలుపుతూ బద్దలయ్యాయని టిడిపి తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి విధ్వంసంపై రాజధాని ఫైల్స్ చిత్రంలో కళ్లకు కట్టినట్లు చూపించారని, ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో అందరికి తెలిసిందన్నారు. ప్రభుత్వం టెర్రరిజంతో చేసిన విధ్వంసం ఈ సినిమా ద్వారా అందరికీ చేరుతుందని జగన్ భయం పట్టుకుని కోర్టుకు వెళ్లారన్నారు. వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో ఎలా నాశనం చేశాడు, రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడు అనే నిజాలు అన్నీ ఈ చిత్రం ద్వారా ప్రజల్లోకి వెళతాయి అని ప్రభుత్వం భయపడుతూ జగన్ కు వణుకు మొదలైందన్నారు. జగన్ రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశారు. అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశారు. సినిమాలో పెద్ద నటులు నటించకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఒక వేళ నటిస్తే ఇబ్బందులు అని వారినీ భయపెట్టేందుకు ప్రయత్నించాలన్నారు. అయితే జగన్ తెలుసుకోవాల్సింది ఏంటంటే...ఎప్పటికైనా నిజం గెలుస్తుంది. ఇప్పుడు అదే జరిగింది. సినిమా ప్రదర్శనకు కోర్టులో అనుకూల తీర్పు రావడం శుభ పరిణామం అన్నారు.60 రోజుల్లో సిఎం జగన్మోహన్ రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఊడిపోవడం ఖాయమని జోస్యం. చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర నాయకులు దంపురి భాస్కర్ యాదవ్, కార్పొరేటర్ ఆర్సి మునికృష్ణ, సీనియర్ నాయకులు ఊక విజయ్ కుమార్, రాష్ట్ర మహిళా నాయకురాలు పుష్పవతి యాదవ్, కార్యాలయం కార్యదర్శి మనోహర్ ఆచారి, బీసీ నాయకులు మునికృష్ణ పాల్గొన్నారు.

# చేనేతల ఆత్మాభిమానం కాపాడుకుంటాం

**- తిరుపతి జిల్లా వీవర్స్ ఫెడరేషన్ సమావేశంలో నేతన్నలు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా సమావేశంను స్థానిక కైకాల వారి కళ్యాణ మండపం నందు జిల్లా అధ్యక్షులు సంగీతం చంద్రశేఖర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు వీవర్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు భండారు ఆనంద్ ప్రసాద్,రాష్ట్ర అధ్యక్షులు ఇనమాల శివరాం ప్రసాద్,కోశాధికారి నాప కుమారస్వామి,ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు హాజరయ్యారు.వక్తలు మాట్లాడుతూ భారత దేశంలో రైతాంగం తర్వాత అతిపెద్ద కుటీర చేనేత పరిశ్రమ అని,అలాంటి పరిశ్రమ నేడు సంక్షోభంలో ఉందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతకు బడ్జెట్ కేటాయింపులో జానాభా ప్రాతిపదికన అమలు చేయడం లేదని అన్నారు.రాజ్యాధికారంలో కూడా జనాభా ప్రాతిపదికన అవకాశాలు అందడం లేదని వాపోయారు.చేనేత సామాజిక వర్గానికి చెందిన కులాలు,కార్మిక సంఘాలు, సహకార సంఘాలు,చేనేత ఉద్యోగ సంఘాలు,వివిధ రాజకీయ పార్టీల చేనేత విభాగాలు, చేనేత కార్మికుల శ్రేయస్సు కోరి,ఏకతాటిపై వచ్చి దేశంలో వివిధ రాష్ట్రముల కలయికతో ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ ఏర్పాటు జరిగిందని తెలిపారు.చేనేత సామాజిక వర్గానికి జనాభా తామాషా ప్రకారం ఎమ్మెల్యే,ఎంపీ సీట్లు కేటాయించాలని, చేనేతలకే చేనేత మంత్రిత్వ శాఖను కేటాయింపు చేయాలని,చేనేతకు ప్రాధాన్యత ఇచ్చే రాజకీయ పార్టీల వైపు మాత్రమే చేనేతలు అభిమానం పెంచుకుంటారని పేర్కొన్నారు.దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టిలో పెట్టుకుని మసలు కోవాలని తెలియజేశారు.చేనేత రిజర్వేషన్ చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.చేనేత ముడి సరకులు ధరలు అకాశానికి అంటుతుందని, తయారైన వస్త్రాలకు గిట్టుబాటు ధర లేదని,చేనేత కార్మికులు తెలిపారు. చేనేత వస్త్రాలు ధరించండి,చేనేతకు చేయూతనివ్వండి, మాకు ఉపాధి దొరకుతుందని కార్మికులు వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు. చేనేత మార్కెట్ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలు తెలుపుతూ,వస్త్ర సౌందర్యం, భారత దేశంలో పండే పత్తికి, ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉన్న విషయంను ఈగల్ సినిమా ద్వారా కూడా తెలియజేసిన చిత్ర యూనిట్ కు గుత్తి త్యాగరాజు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో మన్నెముద్దు శ్రీనివాసులు,పులి సురేష్, బొజ్జ ప్రభాకర్ సాయికుమార్,శివ కుమార్,కోడిపల్లి రాజా, కన్నా వేంకటేశ్వర్లు, పృథ్వీ రవి, పులి మోహన్ రావు,ఆకుల వాసు, సత్యవేడు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు, తిరుపతి,జిల్లా నలుమూలాల నుండి చేనేత నాయకులు,జిల్లా కార్యవర్గ సభ్యులు,ముఖ్య నేతన్నలు పాల్గొన్నారు.

# హరహర తీర్థంలో స్వామి అమ్మవార్ల ఆలయ పునర్నిర్మాణం పనులు పరిశీలన

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ దేవాలమైన హరహర తీర్థంలో పురాతన శివాలయాలనుకి నూతనంగా నిర్మించిన అమ్మవారి దేవాలయమునకు పునర్నిర్మాణం పనులను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఈవో నాగేశ్వరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ పనస కోణంలో వెలిసిన హర హర తీర్థంలో శివాలయము శిథిలావస్థ చేరుకుంటే శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి వెంటనే ఆ శివాలయాన్ని పూర్తిగా తొలగించి. పునర్నిర్మాణ పనులను చేపట్టినము. పున్న నిర్మాణ పనులను వేగవంతం చేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవంలోగా కుంభాభిషేకం నిర్వహించాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా హరహర తీర్థంలో శివాలయంకి కావాల్సిన నూతన శివలింగం మరియు నందీశ్వరుడు విగ్రహంను వెంటనే తెప్పించి జలవాసం దానవాసంలో పెట్టవలసిందిగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అమ్మవారి ఆలయము పునర్నిర్మాణ పనులు కూడా ప్రారంభం అయింది. హరహర తీర్థంలో స్వామి అమ్మవార్ల నూతన ఆలయాలు త్వరలోనే మహా కుంభాభిషేకం నిర్వహిస్తామని ధర్మకర్త మండలి యొక్క ఆశయముని తెలియజేశారు. గిరిప్రదక్షిణలో దట్టమైన పచ్చదన ప్రాంతంలో హర హర తీర్థం ఉన్నది ఈ హరహర తీర్థం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందుతుంది తెలిపారు. అదేవిధంగా ఈ హర హర తీర్థంకి వెళ్లడానికి కనీసం రోడ్డు వసతి కూడా లేకుండా ఉండేది కానీ ఇప్పుడు హర హర తీర్థానికి వెళ్ళడానికి సిమెంట్ రోడ్డు కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసారి వచ్చే శివరాత్రికి వచ్చే భక్తులందరూ కూడా హర హర తీర్థంకి స్వామి వారి దర్శనం భాగ్యం కలిగే విధంగా ఏర్పాటు చేస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి సభ్యులు మున్నా రాయల్,బుల్లెట్ జయశ్యామ్, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, పసల సుమతి, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు దేవస్థాన అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నుకరత్నమ్మ, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏఈ వేణుగోపాల్ రెడ్డి వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ మరియు పట్టణ ప్రముఖులు పగడాల రాజు, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, సురా సురేష్, శివ యాదవ్, బాలా గౌడ్, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఖాట్మండ్ యూనివర్సిటీతో మహిళా ఒప్పందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయు) ఖాట్మండ్ యూనివర్సిటీ నేపాల్ సంయుక్తంగా నేపాల్ లోని ఖాట్మండ్ యూనివర్సిటీలో ఈనెల 15 నుంచి 17 వరకు జరిగిన భారత్ నేపాల్ హయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ లో శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం యూనివర్సిటీతో మహిళా విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రెండు యూనివర్సిటీల మధ్య రీసెర్చ్ కొలాబరేషన్స్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్స్, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్ వంటి అంశాల ద్వారా రెండు యూనివర్సిటీలు ఒకదానితో ఒకటి సహకరించుకుని ఎన్ ఈ పి ట్వంటీ ట్వంటీ ద్వారా ఉన్నటువంటి ఆబ్జెక్టివ్స్ నిఫుల్ ఫిల్ చేసుకోగలుగుతామని విసి భారతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాట్మండు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బోలా తప, రిజిస్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అచ్యుత్ వాంగ్లే పాల్గొన్నారు.

